RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

01.05.2024 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:282

# దద్దరిల్లిన జన జాతర సభ.

# ఫైనల్స్‌లో పౌరుషాన్ని ప్రదర్శించాలి

- సెమీ ఫైనల్స్‌లో కేసీఆర్ ను ఓడించాం.
- రిజర్వేషన్ల రద్దుకు పీఎం, హెూం మంత్రి కుట్ర
- పార్లమెంటులో తెలంగాణను అవమానిస్తున్నపుడు బండి మౌనం
- గుండు, అరగుండును పక్కనపెట్టండి
- వెలిచాల రాజేందర్‌రావును లక్ష మెజారిటీతో గెలిపించాలి
- జమ్మికుంట జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి







జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 30 ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమిఫైనల్స్ కాగా అందులో కేసీఆర్‌ను ఓడించిన ప్రజలు ఫైనల్స్ పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ పౌరుషాన్ని ప్రదర్శించాలని, కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మంగళవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన 'జన జాతర' సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అధ్యక్షతన జరిగిన మీటింగులో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితెల ప్రణవ్ స్వాగతోపన్యాసం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్ చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఆ పార్టీ ముఖ్య లీడర్లు, ప్రజాప్రతినిధులు వేదికను అలంకరించారు. సభకు జనం అశేషంగా హాజరయ్యారు.

హుజూరాబాద్‌కు అండదండలివ్వాలని సీఎంకు ప్రణవ్ విజ్ఞప్తి..

కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితెల ప్రణవ్ స్వాగతోపన్యాసంలో పలు కీలక విషయాలు ప్రస్తావించారు. హుజూరాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ అండదండలు కావాలని సీఎం ను కోరారు. ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు.

దేవాలయాల గురించి చెప్పుకునే బండి సంజయ్ కనీసం మొన్న పార్లమెంట్ పరిధిలో జరిగిన ఇల్లందకుంట రామాలయంలో రాములోరి కల్యాణానికి రాలేదని చెప్పారు. విపరీతమైన ఎండను సైతం లెక్క చేయకుండా సభకు వచ్చిన కాంగ్రెస్ అభిమానులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం జరిగే పార్లమెంటు ఎన్నికలు మన భవిష్యత్‌కు సంభందించిన ఎన్నికలని, ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే ఎలక్షన్స్ అని స్పష్టం చేశారు. బీజేపీ సర్కార్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని,

దేశంలో న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలని ఆకాంక్షించారు. శాసన సభ ఎన్నికల్లో జరిగిన మార్పు ఈ ఎన్నికల్లో కూడా ఉండాలని ప్రజలను కోరారు. మటిస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వెల్లడించారు. 6 గ్యారెంటీలలో ఇప్పటికే కొన్నింటినీ అమలు చేశామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్ సౌకర్యం అమలు చేశామని గుర్తుచేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోనిబిజిగిరి షరీఫ్, హుజురాబాద్ చర్చిలను అభివృద్ధి చేయాలని, దానికి రేవంత్ రెడ్డి సహకారం కావాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలోనే రామరాజ్యం:

అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ సెగ్మెంట్ లో తొలిసారి ఎన్నికల ప్రచార సభకు వచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చి సామాన్యుడి నడ్డీ విరిచిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రామరాజ్యం సాధ్యమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏటా 2 కోట్ల ఉద్యోగాల చొప్పున పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 20 లక్షల ఉద్యోగాలు కల్పించారని వివరించారు.

రాష్ట్ర అధ్యక్ష పదవి తొలగింపునకు కారణమేంటో చెప్పాలి:

మంత్రి పొన్నం ప్రభాకర్.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నందునే సీఎం రేవంత్ కు ఢిల్లీ పోలీసుల నుంచి నోటీసులు అందాయన్నారు. బండి సంజయ్ తరుచూ వివాదాస్పద అంశాలే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఏ కారణం చేత తొలగించారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని మంత్రి పొన్నం కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్(నరసన్న) అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ప్రచారం కోసం రాసిన 'కదులు కదులు' పాట సీడీని ఆవిష్కరించారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేవుడు గుడిలో, భక్తి గుండెల్లో ఉండాలి అంతేకానీ రాముని పేరు చెప్పుకొని హిందూ సంప్రదాయానికి మాయని మచ్చలు వచ్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అయోధ్య రామాలయంలో కల్యాణం పూర్తికాకముందే రాములోరి అక్షింతలను 15 రోజుల ముందు పంపిణీ చేసి హిందూ సంప్రదాయాలను మంటగలిపిన ఘన చరిత్ర ప్రధాని మోడీకే దక్కుతుందని ధ్వజమెత్తారు. దేవుడి బొమ్మలతో ప్రచారానికి వస్తున్న నిజామాబాద్, కరీంనగర్ అభ్యర్థులు ధర్మపురి అర్వింద్, బండి సంజయ్ కుమార్ లను పక్కనపెట్టాలన్నారు. వాళ్లు గుండు, అర గుండు అని ఆరోపించారు. పోరాటాల గడ్డ కరీంనగర్ జిల్లా అని తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమానికి ఊపిరిలూది స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన చరిత్ర జిల్లాకు ఉందని గుర్తుచేశారు. ఈ జిల్లా నుంచి ఎం.సత్యనారాయణ రావు, చొక్కారావు వంటి



లీడర్లు పేద ప్రజల కోసం పోరాడిన ఘన చరిత్ర కలిగి ఉన్నారని వివరించారు. నరేంద్ర మోడీ పార్లమెంట్ లో తెలంగాణను అవమాన పరిచినప్పుడు బండి సంజయ్ మౌనం వహించారని చెప్పారు.

ఐదేండ్లలో బండి సంజయ్ ఏటా ఐదు కోట్ల రూపాయల చొప్పున 25 కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం నుండి 'గాడిది గుడ్డు'ను మాత్రమే తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో దాదాపు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయక పక్కన పెట్టారన్నారు. 400 వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని సవరణ చేసేందుకు ప్రధాని, హెూం మంత్రి కుట్రలు పన్నుతోందని తీవ్రంగా దుయ్యబడ్డారు. కేసీఆర్ కారు కరాబై జుమ్మేరత్ బజార్ కు రిపేర్ కు వెళ్లిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చెరుకు సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, చాడ వెంకటరెడ్డి, సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి టీజేఎస్ లీడర్లు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతా ఎంపీ అభ్యర్ధి నామ

**మీలో ఒకడిని ఆశీర్వదించండి: నామ గారు**

**కాంగ్రెస్ వల్ల ఆటో కార్మికుల బతుకులు దిగజారాయి : ఆటో కార్మికులు**

**ఆటోవాలాగా నామ**

**ఖమ్మం బస్టాండ్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాబలం) ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆటోవాలాగామారారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్ కు పోయి ప్రయాణీకులను ఆటోవాలా లను కలిసి, ఓట్లు అభ్యర్దిం చారు. పిలిస్తే పలుకు తాను ..మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను..మీ వాడిని మీలో ఒకడిని ఆశీర్వదించండటూ నామ వారితో మమేకమయ్యా రు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్ కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు ఈ సందర్భంగా అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న రోజువారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్దించారు



ఆటోవాలాగా నామ

ఈ సందర్భంగా నామ గారు స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యారు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామ తో గోస పడ్డారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామ కి వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు.కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్య లకు



పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నామ కోరారు.ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మ%శీ% , గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్ మోరంపూడి ప్రసాద్, నామ రామారావు నామ భవ్య తేజ సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# నిబద్ధతకు ప్రతిరూపం పుచ్చలపల్లి

ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, సమసమాజం కోసం పోరాడిన విప్లవకారుడు. కులవ్యవస్థను నిరసించి పేరులో కులాన్ని సూచించే పదాన్ని తొలగించుకున్న ఆదర్శవాది. ఉద్యమాల కోసం

తన వాటా కింద వచ్చిన యావదాస్తిని ప్రజా పోరాటాల కోసం ఖర్చు చేసిన మార్గదర్శి. ప్రజలకు, పార్టీకి పూర్తి కాలం ప్రజలకు, పార్టీకి సేవలు అందించాలనే ఉద్దేశంతో పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్న గొప్ప త్యాగశీలి. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు. ఇలా పేర్కొంటూ వెళితే, పేజీలు చాలవు. ఆయనే కామ్రేడ్ "పి.ఎస్". గా పిలువబడిన, "కమ్యూనిస్టు గాంధీ"గా పేరొందిన పక్కా కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున జన్మించి, కమ్యునిజాన్ని ఔపోసన పట్టి, కన్ను మూసే వరకు ఆ భావజాలంలోనే కొనసాగిన పోరాట యోధుడు.పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించారు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించగా, ప్రాథమిక విద్యను వీధిబడిలోనే, తరువాత తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివారు.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితులై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో ఆయనకు కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, సోలీ బాట్లీవాలా వంటి జాతీయ కార్య నిర్వాహక వర్గ సభ్యులైన ప్రముఖ కమ్యూనిస్టు నేతలతో చేరి సుందరయ్య క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యారు. అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించారు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చారు. 1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకరు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించి నపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపారు.

1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యారు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్ధిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. అప్పటి సాధారణ కారదర్శి బి.టి.రణదివే ఈ తీర్మానాన్ని బలంగా సమర్ధించారు. తత్ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ఆయుధాలను సమకూర్చుకోవడం ప్రారంభించారు. త్రిపుర, తెలంగాణ, తిరువాన్కురు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ పోరాట ఘట్టం. ఆ పోరాటానికి ముఖ్యమైన నాయకులలో సుందరయ్య ఒకరు. పోరాట చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపారు. 1952 లో ప్రత్యేక పార్టీ సమావేశంలో మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. పార్టీ అత్యున్నత స్థాయి సంఘమైన "పొలిట్ బ్యూరో" సభ్యునిగా కూడా ఎన్నికయ్యారు.

విజయవాడలో జరిగిన మూడవ పార్టీ కాంగ్రెసులోను, పాలక్కాడ్‌లో జరిగిన నాలుగవ పార్టీ కాంగ్రెసులోను కూడా కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు.

తరువాత అమృత్‌సర్‌లో జరిగిన ఐదవ పార్టీ కాంగ్రెస్‌లో సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కమిటీకి సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలోనే పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. 1962 లో చైనాతో భారతదేశం యుద్ధం సందర్భంగా, పార్టీ నాయకత్వంలో ఎస్.ఎ. డాంగే వర్గం భారత ప్రభుత్వాన్ని సమర్ధించింది. అంతే కాకుండా చైనా, రష్యా విభేదాలు తలెత్తిన నేపథ్యంలో డాంగే వర్గం రష్యాకు అనుకూలమైన పంథాను సమర్ధించింది. అయితే పి.సి.జోషి, రణదివే వంటి నాయకుల వర్గం ఈ విధానాన్ని రివిజనిస్టు మార్గంగా భావించింది. డాంగే వర్గాన్ని లెఫ్టిస్టులనీ, రణదివె వర్గాన్ని రైటిస్టులనీ పిలిచారు. లెఫ్టిస్టు వర్గంలో ఉన్న ప్రముఖ నాయకుడైన సుందరయ్య అమృత్‌సర్ సమావేశం సమయంలో పార్టీ నాయకత్వంలో అధికుల (డాంగే వర్గం) ధృక్పథాన్ని వ్యతిరేకిస్తూ, తన బాధ్యతలన్నింటికీ రాజీనామా చేశారు. 1962 నవంబరులో, చైనా యుద్ధం సమయంలో సుందరయ్యను అరెస్టు చేశారు. "తెలంగాణా ప్రజల పోరాటం - దాని పాఠాలు" అన్న నివేదికలో సుందరయ్య అప్పటి పరిస్థితులనూ, పార్టీ విధానాలనూ, పోరాట క్రమాన్నీ విశదంగా విశ్లేషించాడు. సుందరయ్య తయారు చేసిన ఈ నివేదికను భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 1972 డిసెంబరు నెలలో విడుదల చేసింది.

అక్టోబరు - నవంబరు 1964 లో జరిగిన 7వ పార్టీ కాంగ్రెస్‌లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది. అందులో లెఫ్టిస్టులన బడేవారు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పేరుతో క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఆ పార్టీకి సుందరయ్య సాధారణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం జరిగిన కొద్ది కాలంలోనే భారత జాతీయ కాంగ్రెసు ప్రభుత్వం అనేక మంది సి.పి.ఐ-ఎమ్ నాయకులను అరెస్టు చేసిన సమయంలో సుందరయ్య మే 1966 వరకు నిర్బంధంలో ఉన్నారు.1975 - 1977 కాలంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించి నపుడు అరెస్టును తప్పించు కోవడం కోసం సుందరయ్య అజ్ఞాతంలోకి వెళ్ళారు. 1976 వరకు సుందరయ్య సి.పి.ఐ-ఎమ్ పార్టీ సాధారణ కార్యదర్శిగా కొనసాగారు.

1976లో ఎమర్జెన్సీ కొనసాగుతున్న సమయంలో పార్టీలో 'రివిజనిస్టు' భావాలను వ్యతిరేకిస్తూ సుందరయ్య సాధారణ కార్యదర్శి పదవికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1952లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యారు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యారు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగారు. కొంత కాలం విరామానతరం 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు కొనసాగారు. లీలా అనే సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగిని 1943 ఫిబ్రవరి 27న పార్టీ ప్రధాన కార్యదర్శి పీసీ జోషీ, మరికొద్ది మంది పార్టీ నేతల సమక్షంలో వివాహం చేసుకుని, 1944 చివర్లో పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించు కోవడం ఆయన కుల పక్షపాత రాహిత్యాన్ని స్పష్టం చేస్తుంది. తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడై, కుల వ్యవస్థను నిరసించిన పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి...కులాన్ని సూచించే రెడ్డి తోక పదాన్ని పూర్తిగా తొలగించుకున్న ఆదర్శ మూర్తి. పార్లమెంటు భవనానికి రాష్ట్ర విధానసభకు వెళ్ళినపుడు సైకిలును ఉపయోగించడాన్నిబట్టి ఆయన నిరాడంబరత తేటతెల్లం అవుతుంది. పేదరికం, దోపిడీ నుంచి పేదల విముక్తికి జీవితాన్ని అంకితం చేసిన సుందరయ్య 1985, మే 19న పుచ్చలపల్లి కన్నుమూశారు.

# దేశోద్ధారకుడు కాశీనాథుడు

పత్రికా రంగంలో ఆంధ్ర పత్రిక కు ప్రత్యేక స్థానం ఉంది. అలనాటి సమకాలీన పరిస్తి తులపై తెలుగు వారికి సంపూర్ణ సమాచారం అందజేయాలని మహా సంకల్పంతో ప్రారంభించ బడిన తెలుగు పత్రిక అది. అలాగే నాటినుండి నేటికీ తలనొప్పి నుండి అమృతాంజనాన్ని వేరు చేసి చూడ గలగని ప్రత్యేకత అమృతాంజనంది. ఆంధ్ర పత్రిక ప్రారంభించింది, అమృతాంజన్ లిమిటెడ్ స్థాపించింది కాశీనాథుని నాగేశ్వరరావే కావడం విశేషం. కాశీనాథుని నాగేశ్వరరావు (1867 - 1938) ప్రముఖ పాత్రికేయులు, వ్యాపారవేత్త, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ నాయకులు, గ్రంథాలయాల విస్తరణకు కృషి చేసిన విద్యా వేత్త, దానశీలి, ఖాదీ ఉద్యమాన్ని ప్రోత్సహించిన దేశి భక్తులు.కాశీనాథుని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా ఎలకుర్రు గ్రామంలో 1867లో మే 1న శ్యామలాంబ, బుచ్చయ్యలకు జన్మించారు. నాగేశ్వరరావు పంతులుగా దేశోద్ధారక, విశ్వదాతగా తెలుగు వారు గౌరవించేవారు. 1935లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అతనును 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించింది. ఆయనకి ఆంధ్ర మహాసభ వారు దేశోద్ధారక అని బిరుదు ఇచ్చారు.

ప్రాథమిక విద్య స్వగ్రామంలో, తరువాత మచిలీపట్నంలో చదువుకున్న ఆయన1891లో మద్రాసు క్రిస్టియన్ కాలేజిలో పట్టభద్రుడయ్యారు. ఆ సమయాన వివేకవర్ధనిలో కందుకూరి వీరేశలింగం వ్యాసాలకు ప్రభావితులు అయినారు. కొద్దికాలం మద్రాసులోనూ, కలకత్తా, బొంబాయిలో ఉద్యోగ వ్యాపారాలు చేస్తూ, వ్యాపార ఆసక్తితో 1893లో అమృతాంజన్ లిమిటెడ్ స్థాపించారు. స్వయంగా రూపొందించిన అమృతాంజనం అతి కొద్దికాలంలో అద్భుతమైన ప్రజాదరణ పొందడం విశేషం. 1907లో సూరత్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సభలో పాల్గొన్న తరువాత తెలుగు వారికి స్వభాష లోనే వార్తా సమాచారాలను అందించాలన్న అవసరాన్ని గుర్తించారు. సెప్టెంబరు 1908లో బొంబాయి నుండి ఆయన ప్రారంభించిన ఆంధ్ర పత్రిక వార పత్రిక తెలుగువారి అభిమాన పాత్రం కాగా, నాగేశ్వరరావు వ్యాసాలు సామాజిక చేతనా దృక్పథాన్నీ, సమకాలీన చరిత్రపై అవగాహననూ ప్రతిబింబించాయి. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు ప్రపంచంలో మారుతున్న పరిస్థితులనూ, రాజకీయ పరిణామాలనూ తెలుగువారికి తమ స్వంత భాషలో అందించాలనే ఉద్దేశంతో ఆంధ్ర పత్రిక దిన పత్రికను ప్రారంభించారు. 1914 ఏప్రిల్ 1న మద్రాసునుండి ఈ పత్రిక తొలిసారిగా వెలువడడం తెలుగు పత్రికా రంగంలో ఒక సువర్ణాధ్యాయం. 1924లో భారతి అనే సాంస్కృతిక, సాహితీ పత్రికను ప్రారంభించారు. తెలుగు సాహితీ ప్రియులకు చిరకాలం అభిమాన పత్రికగా మారింది.

మద్రాసు ప్రెసిడెన్సీనుండి ఆంధ్ర ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా విభజించాలన్న ఉద్యమానికి అరంభ దశనుండి నాయకులుగా ఉన్నవారిలో నాగేశ్వరరావు ఒకడు. ఈ విషయమై తన పత్రికలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తెలుగు భాష, సంస్కృతిలకు సంబంధించిన ఇతర విషయాలలోనూ తెలుగు జాతికి చేసిన సేవను గౌరవిస్తూ తెలుగువారు ఆయనను దేశోద్ధారక అని సత్కరించారు.టంగుటూరి ప్రకాశం సనకాలికు లైన నాగేశ్వరరావు 1924 - 1934 మధ్యకాలంలో నాలుగు సార్లు ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఉన్నారు. ముఖ్యంగా ఖద్దరు ఉద్యమానికి నాగేశ్వరరావు బలమైన మద్దతును, సహకారాన్ని అందించారు. అలాగే ఉప్పు సత్యాగ్రహం సమయంలో చురుకుగా పాల్గొన్న నాయకులలో ఒకరుగా గుర్తింపు ఉంది. 1931లో ఒక సంవత్సరం జైలులో ఉన్నపుడు నాగేశ్వరరావు భగవద్గీత గురించి వ్యాఖ్య వ్రాసాడు. నాగేశ్వరరావు అసమాన దానశీలి. ఆయన ఇంటినుండి వట్టిచేతులతో ఎవరూ వెళ్ళేవారు కాదు. అతను దాతృత్వానికి అబ్బురపడి మహాత్మా గాంధీ అతనును విశ్వదాత అని కొనియాడారు. కాశీనాథుని భారతి, ఆంధ్ర పత్రిక వంటి పత్రికలు, ఆంధ్ర గ్రంథమాల వంటి ప్రచురణలు, ఉగాది ప్రత్యేక సంచికలు వెలువరించారు. ఆంధ్ర గ్రంథమాల ద్వారా తెలుగు భాషలో అనేక భాషా, సాహితీ, విజ్ఞాన శాస్త్ర విషయాలపై గ్రంథాలను పరిచయం చేసి శాస్త్ర, సాహిత్య విజ్ఞానాభి వృద్ధికి దోహదం చేశారు. బసవ పురాణం, పడింతారాధ్య చరిత్ర, జీర్ణ విజయ నగర చరిత్ర, తంజావూరాంధ్ర నాయకుల చరిత్ర మొదలగు పూర్వపు గ్రంథాలను, మాలపిల్ల, మహాత్మాగాంధీ ఆత్మకథ మున్నగు ఆధునిక గ్రంథాలనేకాలు ప్రచురించారు. వ్యాసాలు, అనేక గ్రంథాలకు పరిచయ వాక్యాలు, ప్రవేశికలు కూడా లిఖించారు. తెలుగు నాటకం అభివృద్ధి చేసేందుకు ఆంధ్ర నాటక కళా పరిషత్తును 1929లో స్థాపించిన నాటకరంగ ప్రముఖుల్లో కూడా ఆయన ఒకరు. తెలుగు జాతికీ, తెలుగు భాషకూ, తెలుగు సంస్కృతికీ ఎనలేని సేవ చేసిన కాశీనాథుని నాగేశ్వరరావు 1938లో మరణించారు.

## తిరుపతిలో కనిపించని పాత నేతలు

తిరుపతి, ఏప్రిల్ 30,ఉమ్మడి చిత్తూరు జిల్లా అనగానే పలువురు రాజకీయ నేతలు గుర్తుకు వస్తారు. ఇక్కడ నుంచే ఎంతో మంది ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా సేవలు అందించారు. ఇక్కడ నుంచి రాష్ట్రమే కాదు కేంద్ర స్థాయిలో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి జిల్లాలో అప్పుడు సీనియర్ నాయకులు నేడు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కొందరు వారసులు రాజకీయాలపై ఆసక్తి చూపినా, వారికి ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెంది రాజకీయాలకు దూరంగా ఉన్నారు.చదలవాడ కృష్ణమూర్తి 1973లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేశారు. 1981లో నాయుడుపేట సర్పంచ్‌గా గెలిచారు. ఈ క్రమంలో 1994లో తిరుపతి నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించారు, కానీ పలు కారణాలతో శ్రీకాళహస్తి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. చదలవాడ కృష్ణమూర్తి 1999లో కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించడంతో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి తిరుపతి నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారి అసెంబ్లీకి వెళ్లారు.అనంతరం కొద్ది రోజులు పార్టీకి దూరంగా ఉండి 2014లో తిరుపతి టీడీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కినా, చివరి నిమిషంలో అది చేజారింది. 2014లో పార్టీ అధికారంలోకి రావడంతో టీటీడీ చైర్మన్‌గా నియమితులయ్యారు. 2018లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరి తిరుపతి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాజకీయాలలో చక్రం తిప్పిన నేతలు కొందరు కొందరు కన్నుమూయగా, మరికొందరు నేడు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.గల్లా కుటుంబ అంటే రాష్ట్ర రాజకీయాల్లో తెలియని వారు లేరు. ఎన్నో పరిశ్రమలు పెట్టు ఉపాధి కల్పన చేసిన కుటుంబం. చంద్రబాబు సొంత గడ్డ అయిన చంద్రగిరి నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలుగా మారిన వారు. గల్లా అరుణకుమారి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కి అధ్యక్షులు గానూ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి జనరల్ సెక్రెటరీ గా వ్యవహరించారు. ఆ తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1989 లో మొదటిసారి, 1999-2014 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించారు. రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన తరువాత మూడు సార్లు మంత్రి పదవిలో కొనసాగారు. 2008వ సంవత్సరంలో వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈమె ఆరోగ్యశ్రీ పథక విజయానికి ముఖ్య భూమిక పోషించారు. 2009లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో నాల్గవసారి విజయం సాధించి రోడ్లు భవనాల శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2010 నవంబరులో రోశయ్య రాజీనామా చేసిన తర్వాత ముఖ్యమంత్రి అయిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో భూగర్భ, గనుల శాఖా మంత్రిగా సేవలు అందించారు. రాష్ట్ర విభజనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 శాసనసభ ఎన్నికల్లో మళ్ళీ చంద్రగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అదే సమయంలో రాజకీయ అరంగేట్రం చేసిన తన తనయుడు గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ తరపున గుంటూరు నియోజక వర్గానికి పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక అయ్యారు. ఓటమి తరువాత రాజకీయాలలో ఉన్న 2019 ఎన్నికల తరువాత ఇబ్బందులు పడ్డారు. వ్యాపార పరంగా ఇబ్బందులు రావడంతో కుటుంబం మొత్తం రాజకీయాలకు దూరంగా ఉన్నారు.ఈ పేరు పెద్దగా ఎవరికి ఇప్పటి తరం వారికి తెలియకపోవచ్చు కాని గల్లా అరుణకుమారి తండ్రి అంటే ఇట్టే గుర్తు పడుతారు. రాజన్న స్వతంత్ర పార్టీ తరపున చిత్తూరు నియోజక వర్గము నుంచి వరుసగా రెండు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. 6వ లోక్ సభకు 1977-1980 మధ్య కాలంలోనూ, 7 వ లోక్ సభకు 1980-1984 మధ్య కాలంలో వీరు పార్లమెంటు సభ్యునిగా వ్యవహరించారు.ఈయన పాత కాలం వారికి స్పీకర్ గా.. కొత్త తరం వారికి కాలేజీ వ్యవస్థపకుడిగా తెలుసు. 1967, 1978లో తిరుపతి నుంచి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. 27 మార్చి 1981 నుండి 6 సెప్టెంబర్ 1982 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 7 సెప్టెంబర్ 1982 నుండి 16 జనవరి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా కూడా సేవలు అందించారు. 202లో 86 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు.చంద్రబాబు నాయుడు, శివప్రసాద్ బాల్య స్నేహితులు. ఆయన ద్వారా రాజకీయాలలోకి వచ్చి 1999లో సత్యవేడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 1999-2001 మధ్య సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు. చిత్తూరు పార్లమెంటు సీటు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో 2009, 2014లో చిత్తూరు నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రెడ్డప్ప చేతిలో ఓటమిచెందారు. 2019 సెప్టెంబరు 21న కన్నుమూశారు. రాజకీయాలతో పాటు సినిమా పై ఆయనకు ఉన్న ఆసక్తి తో పలు సినిమాల్లో నటించారు. వీరి కుటుంబం నుంచి మరెవ్వరు రాజకీయాల్లోకి రాలేదు. గుమ్మడి కుతూహలమ్మ 1979లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. చిత్తూరు జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యకర్తగా, 1980 - 1985 సమయంలో చిత్తూరు జిల్లా జెడ్పి చైర్ పర్సన్ గా, కో- ఆప్షన్ సభ్యురాలిగా పనిచేశారు. 1985లో వేపంజేరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా శాసనసభకు ఎన్నికయ్యారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత రాజకీయాలకు దూరంగా ఉన్న ఆమె 2023లో కన్నుమూశారు.

## కేసీఆర్ జోస్యంపై ...మంటలు

విజయవాడ, ఏప్రిల్ 30 తెలంగాణలో అధికారంలో కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై జోస్యం చెప్పడం మొదలుపెట్టారు. ఏపీలో పోరు ఉత్కంఠభరితంగా సాగుతున్నప్పటికీ ఎడ్జ్ ఎన్డీఏ కూటమికే ఉందని ప్రముఖ సర్వే సంస్థలు వెల్లడించాయి. ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడటంతో ప్రీపోల్ సర్వేలకు ఫుల్‌స్టాప్ పడితే బీఆర్ఎస్ అధ్యక్షుడు మాత్రం తనదైన స్టైల్లో మరోసారి జగన్‌కు మద్దతు ప్రకటించారు. అధికారంలోకి వచ్చేది మళ్లీ జగనేనని తేల్చేశారు. దాంతో ఇప్పుడు అటు నెటిజన్లకి ఇటు టీడీపీ నేతలకు టార్గెట్ అవుతున్నారు ఆ మాజీ సీఎం.తెలంగాణలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ఇక జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పాలని టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేసిన కేసీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద షాకే తగిలింది. సీన్ మొత్త రివర్స్ అయింది. దాంతో జాతీయ రాజకీయాల సంగతి పక్కనపెట్టి రాష్ట్రంలో పార్టీని కాపాడుకునే పనిలో పడ్డారాయన అలాంటాయన తాజాగా ఏపీ ఎలక్షన్ రిజల్ట్స్‌పై జోస్యం చెప్పారు. ఏపీలో అధికారంలోకి వచ్చేది మళ్లీ జగనేనని తేల్చేశారు. వాస్తవానికి కేసీఅర్ ఇపుడే కాదు ఎపుడూ జగన్ పేరే చెప్పారు. రాష్ట్ర విభజన తరువాత జరుగుతున్న మూడవ ఎన్నిక ఇది.2014 ఎన్నికల్లో కూడా కేసీఆర్ అదే చెప్పారు. తెలంగాణలో తాను, ఏపీలో జగన్ సీఎంలు అవ్వబోతున్నామని పోలింగ్ ముగియగానే ప్రకటించారు. అది జరగలేదు ఇక 2018లో కేసీఆర్ తెలంగాణాలో రెండోసారి అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కి ఆయన అన్ని రకాలుగా సాయపడ్డారన్న ప్రచారం జరిగింది. దానికి తగ్గట్లే కేసీఆర్, జగన్‌ల రహస్య మైత్రిపై టీడీపీ నేతలు ఆరోపణలు గుప్పిస్తుంటారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి రావాల్సిన ఆస్తుల విషయంలో జగన్ ఉదాసీనంగా వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది.గత ఎన్నికల సమయంలో కేసీఆర్ జగన్ కు ఆర్థికంగా సాయపడ్డారని టీడీపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. జగన్ కేసీఆర్ కు మంచి మిత్రుడని, ఆయన అలా మాట్లాడకుండా తాము ఎలా గెలుస్తామని చెబుతాడంటూ టీడీపీ నేతలు ఇప్పుడు మండిపడుతున్నారు. చంద్రబాబు అంటే ఫస్ట్ నుంచి కేసీఆర్ కు పడదని, చంద్రబాబును అనేకసార్లు మీడియా సమావేశాల్లో కేసీఆర్ విమర్శలు చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. పైగా జగన్ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.ఇపుడు కూడా గెలిచేది జగన్ అనే కేసీఆర్ చెబుతున్నారు. జగన్ గెలవాలని కేసీఆర్ కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. మరి ఆయన జోస్యం ఎంత వరకు కరెక్ట్ అవుతుందో కాని సోషల్ మీడియాలో మాత్రం ఆయన ట్రోల్ అవుతున్నారు. టీడీపీ నేతలైతే కేసీఆర్‌పై ఒక రేంజ్లో ఫైర్ అవుతున్నారు.అయితే ఎన్నికల సమయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో టీడీపీ అప్రమత్తమయిందంటున్నారు.

# సర్వేపల్లిలో టీడీపీకి బూస్టింగ్

నెల్లూరు, ఏప్రిల్ 30 పీలో ఎన్నికల శంఖారావం మోగనున్న క్రమంలో నెల్లూరు జిల్లాలో ఇన్నాళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అన్నట్టు మారింది రాజకీయం. కడప తర్వాత వైసీపీకి కంచుకోటగా ఉంది నెల్లూరు జిల్లా. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో జఅఖ 10 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలు అవుతాయి అనే మాట ఇప్పుడు అధికార వైసీపీకి కరెక్ట్ గా సెట్ అయ్యేలా కనిపిస్తుంది. నాడు సీట్లు అన్నింటినీ క్లీన్ స్వీప్ చేసిన ఫ్యాన్ పార్టీ ఈసారి మాత్రం పవర్ లేక మూలనపడిందా అనే డౌట్ వస్తుంది. వైసీపీ సర్కారుపై ఉన్న వ్యతిరేకతతో నెల్లూరు జిల్లాలో టీడీపీకి ఫుల్ బూస్టింగ్ వస్తుంది. ఈ క్రమంలోనే వైసీపీ కంచు కోటలోనే టీడీపీ జెండా రెపరెపలాడనుందా అనే ఆసక్తి సర్వత్రా నెలకొంటుంది. ఏది జరిగినా మన మంచికే.. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని సహజంగా అంటుంటారు. ఈ నానుడు రాజకీయాల్లోనూ వినిపిస్తూ ఉంటుంది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత కూడా ఎక్కడా కుంగిపోకుండా పార్టీ శ్రేణులను నడిపిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. వైసీపీ కంచుకోటగా చెప్పుకునే నెల్లూరు జిల్లాలో ఈసారి మాత్రం వైసీపీపై ఉన్న వ్యతిరేకత టీడీపీకి అనుకూలంగా మారిందా అంటే. అవుననే సమాధానం వినిపిస్తుంది. ఇక దొరికిందే ఛాన్స్ అని ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రబాబు వరుస పర్యటనలతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పని ఉంటూ పార్టీ క్యాడర్లో నూతన జోష్ నింపుతున్నారు.నెల్లూరు జిల్లాలో తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినప్పటికీ వైసీపీ ఏర్పడ్డప్పటి నుంచి ఆ పార్టీ ఇక్కడ కీలకంగా మారింది. కానీ ఈసారి మాత్రం టీడీపీ బలం గట్టిగా ఉండడంతో వైసీపీ కంచుకోటని బద్దలు కొట్టేందుకు చూస్తోంది. జిల్లాలోని బడా నేతలు అందరిని ఆకర్ష్ పథకం కింద టీడీపీ గూటికి చేరేలా చేయడంలో టీడీపీ సక్సెస్ అయ్యింది. కీలక నేత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైతం ఇప్పుడు టీడీపీ నుంచి బరిలో ఉన్నారు. దాంతో ఈసారి ఏదేమైనా తాడోపేడో తెలుసుకునేందుకు సై అంటే సై అంటున్నారు టీడీపీ నేతలు. టీడీపీకి సపోర్ట్ గా బీజేపీ, జనసేన కూడా ఆయుధాలను సంధిస్తూ తోడవడంతో చంద్రబాబు వైసీపీ ప్లాన్స్ కి పై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు.ప్రజాగళం పేరిట వరుసగా పర్యటనలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు చంద్రబాబు. నెల్లూరు జిల్లాలో ఓఓఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలంతా సైకిల్ ఎక్కేయడంతో.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఛాన్స్ మిస్ చేసుకొను అంటూ బాబు ప్లాన్స్ వేస్తున్నారు. అందుకు గాను నిన్న ఒక్కరోజే ఉమ్మడి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పర్యటించారు చంద్రబాబు. ముందుగా గూడూరులో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా తాను ఏం చేశానో చెబుతూనే భవిష్యత్తులో ఏం చేయబోతున్నాను కూడా చంద్రబాబు మహిళలకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం చేశారు. దీంతో నియోజకవర్గ మహిళల్లో సైతం కొత్త జోష్ నెలకొంది. అలానే ఈ మీటింగ్ కి గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట నుంచి కూడా పార్టీ ప్రముఖ నాయకులు ఇక్కడకి రావడం పార్టీకి ప్లస్ గా మారింది.అదే స్పీడ్ లో సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో కూడా చంద్రబాబు పర్యటన సాగింది. ముందుగా రోడ్ షోలో పాల్గొన్న చంద్రబాబు వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూడా ఘాటైన విమర్శలు చేశారు. కేజిఎఫ్ 1, కేజీఎఫ్ 2 సినిమా థియేటర్లలో చూస్తే కేజిఎఫ్ త్రీ మాత్రం సర్వేపల్లి లో చూడవచ్చని సెటైర్లు వేశారు. మైనింగ్ మాఫియాతో వైసీపీ నేత ఫుల్ గా దోచుకుంటున్నారని బాబు దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వరుస పర్యటనలతో గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో కాస్త స్తబ్దుగా ఉన్న టీడీపీ క్యాడర్లో కదలికలు వచ్చాయని అభిప్రాయపడుతున్నారు.అలానే వైసీపీలో అభ్యర్థులను ఎదుర్కోవడం కోసం టీడీపీ గెలుపు గుర్రాలపై దృష్టి పెట్టి అభ్యర్థులను ప్రకటించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారంతో పాటు అధికార పక్ష నాయకులను దీటుగా ఎదుర్కొంటూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఈ నూతన ఉత్తేజం ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు కురిపిస్తాయా అంటే కాదనలేని పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు స్తబ్దుగా ఉన్న టీడీపీ క్యాడర్. చంద్రబాబు పర్యటనలతో జోష్ తెచ్చుకుంది. ఇక వైసీపీ ప్రధాన లీడర్లు టీడీపీలోకి రావడంతో గెలుపు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరి వైసీపీ వ్యతిరేకతతో పాటు ఆ పార్టీ ముఖ్య నేతలంతా టీడీపీ లోకి రావడం వరుస పర్యటనలతో చంద్రబాబు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపడమే కాకుండా..అధికార పార్టీ నేతలపై వాగ్బాణాలు సందిస్తూ దూసుకుపోవడం చూస్తుంటే నెల్లూరు జిల్లాలో టీడీపీ ఈసారి గట్టిగా విక్టరీ కొడుతుందా ? అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది

# రాయచోటిలో శ్రీకాంత్ కు ఉక్కపోత తప్పదా

కడప, ఏప్రిల్ 30 రాయచోటి పేరు చెబితే ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డే గుర్తుకువస్తారు. గడికోటకు కంచుకోటగా మారింది రాయచోటి. ముందు కాంగ్రెస్ నుంచి తర్వాత వైసీపీ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. ఈ హాట్‌సీట్‌లో ఈ సారి ఎలాగైనా పాగా వేయాలని చూస్తోంది ప్రతిపక్ష టీడీపీ. వైసీపీలో శ్రీకాంత్‌రెడ్డే కింగ్.. ఆయనకు సరైన ప్రత్యర్థిగా మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిని రంగంలోకి దింపింది టీడీపీ? రాజకీయ కుటుంబానికి చెందిన మండిపల్లి ఒక్కరికే వైసీపీ కోటను బద్దలు కొట్టే సామర్థ్యం ఉందని టీడీపీ భావిస్తోందట. మరి పసుపుదళం ఆశలు నెరవేరుతాయా? శ్రీకాంత్‌రెడ్డి కోటను టచ్ చేయడం అంత ఈజీనా?? అసలు రాయచోటి స్టోరీ ఏంటిఒకప్పుడు కడప జిల్లా రాజకీయ సంచలనాలకు కేంద్రంగా ఉన్న రాయచోటి.. ఇప్పుడు అన్నమయ్య జిల్లా కేంద్రంగా మారింది. రాజంపేట పార్లమెంట్ పరిధిలోకి వచ్చే రాయచోటి రాజకీయం ఎప్పుడూ రసవత్తరమే.. 1955లో ఏర్పడిన రాయచోటి నియోజకవర్గం నుంచి ఎక్కువసార్లు కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. టీడీపీ సీనియర్ నేత సుగవాసి పాలకొండ్రాయుడు హవాతో కాంగ్రెస్ వెనకబడినా.. 2009లో సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఎంట్రీతో ఇక్కడ రాజకీయం మొత్తం మారిపోయింది.తొలిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్‌రెడ్డి.. ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉండగా.. అసెంబ్లీలో సమర్థంగా తన వాణి వినిపించిన శ్రీకాంత్‌రెడ్డి.. వైఎస్ మరణం తర్వాత జగన్‌తోనే నడిచారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012లో ఉప ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అప్పటి నుంచి వైసీపీలో కీలకనేతగా వ్యవహరిస్తున్నారు శ్రీకాంత్‌రెడ్డి. 2014, 2019 ఎన్నికల్లోనూ ఘన విజయం సాధించి నియోజకవర్గంలో తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు శ్రీకాంత్‌రెడ్డి.రాయచోటి నియోజకవర్గంలో మొత్తం రెండు లక్షల 31 వేల 637 ఓట్లు ఉన్నాయి. గత రెండు ఎన్నికల్లోనూ 95 వేల పైచిలుకు ఓట్లు సాధించి విజయఢంకా మోగించింది వైసీపీ. 2004లో ఇక్కడ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన పాలకొండ్రాయుడు.. 2009లో యువకుడైన శ్రీకాంత్‌రెడ్డి చేతిలో ఓటమి చెందారు. వృద్ధాప్యం కారణంగా ఆయన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉండటంతో పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్‌బాబు టీడీపీకి నాయకత్వం వహించారు. కానీ, శ్రీకాంత్‌రెడ్డిపై పట్టు సాధించలేకపోయారు. దీంతో రెడ్డప్పగారి రమేశ్‌రెడ్డిని తెరపైకి తెచ్చింది టీడీపీ. ఈ ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో ఇటీవలే వైసీపీలో చేరారు రమేశ్‌రెడ్డి.ఇక్కడి నుంచి వైసీపీ తరఫున మళ్లీ గడికోట శ్రీకాంత్‌రెడ్డే పోటీ చేస్తున్నారు. అధిష్టానంలో పట్టుతోపాటు.. జగన్‌తో ఉన్న సాన్నిహిత్యం వల్ల శ్రీకాంత్‌రెడ్డి జిల్లాలోనూ కీలకనేతగా ఎదిగారు. నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా మార్చడంతో శ్రీకాంత్‌రెడ్డి క్రేజ్ కూడా బాగా పెరిగింది. సీనియర్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారు శ్రీకాంత్‌రెడ్డి. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో మరోమారు గెలవడం ఖాయమంటున్నారు శ్రీకాంత్‌రెడ్డి.వైసీపీకి కంచుకోటగా మారిన రాయచోటిలో ఈ సారి ఎలాగైనా గెలవాలనే టార్గెట్‌తో కొత్త నేతను తెరపైకి తెచ్చారు చంద్రబాబు. ఎప్పటి నుంచో పార్టీనే నమ్ముకున్న నేతలను కాదని.. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని తెరపైకి తెచ్చారు. 2003 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న రామ్‌ప్రసాద్‌రెడ్డికి నియోజకవర్గంలో గట్టి పట్టు ఉందని చెబుతున్నారు. ఆయన తండ్రి నాగిరెడ్డి 1985, 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాయచోటి ఎమ్మెల్యేగా పనిచేశారు. 1994లో రామ్‌ప్రసాద్‌రెడ్డి సోదరుడు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆయన సోదరి శ్రీలతరెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు.ఇక రామ్‌ప్రసాద్‌రెడ్డి తల్లి సుశీలమ్మ చిన్నమండెం మండలం మండలాధ్యక్షురాలిగా పనిచేశారు. దీంతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని ఢీకొట్టడం ఒక్క రామ్‌ప్రసాద్‌రెడ్డికే సాధ్యమని నిర్ణయించి టికెట్ కట్టబెట్టారు చంద్రబాబు. ఈ మధ్య పార్టీలోకి వచ్చిన మండిపల్లెకి టికెట్ ఇవ్వడం పట్ల కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఐతే మాజీ సీఎం, రాజంపేట లోక్‌సభ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మద్దతు ఉండటంతో రామ్‌ప్రసాద్‌రెడ్డి వైపే మొగ్గు చూపింది టీడీపీ.బలిజలు ఎక్కువగా ఉన్న రాయచోటి నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల తరఫున అగ్రవర్ణాలకు చెందిన నేతలే పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. జనసేనతో పొత్తు ఉండటం వల్ల బలిజ ఓట్లతో లబ్ధి పొందవచ్చునని భావిస్తోంది టీడీపీ. కానీ, నియోజకవర్గంలో రెండు దశాబ్దాలుగా పాతుకుపోయిన శ్రీకాంత్‌రెడ్డిపై పైచేయి సాధించడం అంత సులువేమీ కాదనే విశ్లేషణలే ఎక్కువగా ఉన్నాయి. పైగా టీడీపీలో అంతర్గత విభేదాల వల్ల అంతిమంగా వైసీపీకే మేలు జరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయంలో ఇంకా మార్పులు చోటుచేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో రాయచోటిపై ఎవరి జెండా ఎగురుతుందనే ఉత్కంఠ రోజురోజుకు ఎక్కువవుతోంది.

# కొండెక్కిన కొబ్బరి బొండం ధర

కర్నూలు, ఏప్రిల్ 30, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు అమాంతం పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇక కొందరికి బయటకు రావడం తప్పనిసరి అవుతోంది. అలాంటి వాళ్లు వేసవి దాహార్తిని తీర్చేకునేందుకు రోడ్లపై ఉండే కొబ్బరి బోండాలు, చెరుకు రసం, జ్యూస్‌లు, కూల్ డ్రింక్‌లు తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే.. కొబ్బరి బోండాలు నేచురల్‌గా పండటంతో పాటు.. ఆరోగ్యానికి కూడా మంచిది కావడంతో కోకోనట్ వాటర్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు ప్రజలు.ఇదే అదునుగా చేసుకున్న రెండు తెలుగు రాష్ట్రాల వ్యాపారులు కొబ్బరి బోండాల ధరలు అమాంతం పెంచేస్తున్నారు. అంతే కాకుండా సిండికేట్?గా మారి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. వేసవి తాపాన్ని అవకాశంగా తీసుకొని వ్యాపారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన వారు కూడా కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు. దీంతో కొబ్బరి బోండాల మాఫియా ఎక్కువైపోతుంది. ఇక మొన్న, నిన్నటి వరకు రూ. 30, రూ. 40 ఉండే ధరలు ఇప్పుడు ఏకంగా కొండెక్కుతున్నాయి.ఒక్క కొబ్బరి బొండం ధర రూ.60 పలుకుతోంది. అయితే.. ఇతర జిల్లాలతో పోల్చితే కర్నూలు జిల్లాలో ఇది చాలా ఎక్కువగా ఉన్నాయని నగరవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కొబ్బరి బోండాల ధరలు తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా ఈ మండే ఎండలకు వడదెబ్బ కంటే.. కొబ్బరి బోండాల రేట్లు దారుణంగా ఉన్నాయంటూ ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

అదే బాటలో నిమ్మకాయలు

ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. ఇళ్ల నుంచి బయటకు వస్తే మాడు సుర్రుమంటోంది. ఉదయం పది దాటిందంటే చాలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు మంచినీళ్లు, ఓఆర్ఎస్, నిమ్మకాయ నీళ్లు తాగుతున్నారు. దీంతో రాష్ట్రంలో నిమ్మకాయ ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. మార్కెట్లో కూడా ఎప్పుడూ లేనంత ధరలు పలుకుతున్నాయి.

# కడపలో కొత్త ముఖాలు

కడప, ఏప్రిల్ 30,ఉమ్మడి కడప జిల్లాలో నాలుగు చోట్ల కొత్తగా కూటమి నుంచే మొదటిసారి అభ్యర్థులు ఉన్నారు. ఈ నలుగురిలో ఎందరి సంకల్పం నెరవేరుతుందన్నది వారి రాజకీయ భవితవ్యంపై ఆధారపడి ఉంది.ఉమ్మడి కడప జిల్లాలో నలుగురు కొత్త అభ్యర్థులు ఎన్డీఏ కూటమి నుంచి బరిలో దిగారు. వైసీపీ సిట్టింగ్‌లకు, ఒక చోట సీనియర్ కు టికెట్ ఇవ్వగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పొత్తుల్లో నాలుగు చోట్ల కొత్తవారిని బరిలో దించారు . వీరిలో ఒకరు బీజేపీ, మరొకరు జనసేన పార్టీ నుంచి పోటీ చేస్తుండగా మరో ఇద్దరు టీడీపీ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు . వీటిలో కమలాపురం, కడప, బద్వేలు, రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. కమలాపురం, కడప అసెంబ్లీలు జనరల్ స్థానాలు కాగా రైల్వే కోడూరు, బద్వేలు నియోజక వర్గాలు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ఉన్నాయి.జిల్లాలోని కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్కడ నుండి వైసీపీ అభ్యర్థిగా మూడోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రనాథరెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయనపై 2014, 2019 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ పుత్తా నర్సింహారెడ్డి పోటీ చేశారు.

ఈ సారి పుత్తా తనయుడు గుత్తా చైతన్య రెడ్డి కొత్తగా బరిలో దిగారు. కమలాపురం నియోజకవర్గంలో చేతన్య రెడ్డి తండ్రి నరసింహారెడ్డి నాలుగు సార్లు పోటీ చేసారు. ఈసారి ఎన్నికల్లో తన కుమారుడిని అభ్యర్థిగా బరిలో దించడంతో ఆయనకు సానుభూతి పవనాలు కలిసి వస్తాయనే అంచనాలు కనిపిస్తున్నాయి. ఇందుకు తోడు ప్రభుత్వ వ్యతిరేకత సానుకూలంగా మారుతుందన్న ధీమా వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉంటే పుత్తా నరసింహారెడ్డి ,ఆయన తనయుడు చైతన్య రెడ్డి లు సుమారు ఏడాది నుంచి ఎన్నికలపై దృష్టి సారించారు. వారి పట్ల జనం చూపిస్తున్న ఆదరణ నేపథ్యంలో ధీమాతో ఉన్న చైతన్య రెడ్డి సంకల్పం అసెంబ్లీలో అడుగుపెట్టేలా సానుకూలంగా మారుతుందేమో చూడాలి.ఉమ్మడి జిల్లా కేంద్రమైన కడపలోను ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇక్కడ వైసీపీ అభ్యర్థిగా మూడోసారి బరిలో దిగి హ్యాట్రిక్ కొట్టాలన్న కసరత్తులో ఉన్న ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషాపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధవి రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆమె కూడా మొదటిసారి ఎన్నికల్లో బరిలోకి దిగారు. కడపలో పోటీకి సమాయత్తమైనప్పటినుంచి అలుపెరగని పోరు సాగిస్తున్నారు. ఇన్చార్జిగా నియమించింది మొదలు నాటి నుండి నేటి వరకు జనం మధ్యలో తిరుగుతున్నారు. అంజాద్ భాషను, వైసీపీ ధీటుగా ఎదుర్కొనే నమ్మకాన్ని పార్టీతో పాటు పార్టీ శ్రేణులకు కల్పించారు. ఆమె అసెంబ్లీ ఎన్నికల కోసం చేస్తున్న కసరత్తు పార్టీని కూడా పటిష్ట పరిచిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలో అనేక మందిని పార్టీలో చేర్పించుకుంటూ కష్టపడుతున్న ఆమె అదృష్టం అసెంబ్లీ తలుపులు తడుతుందేమో చూడాలి.ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన బద్వేలు నుంచి ఇద్దరు అభ్యర్థులు విద్యావంతులే. వీరిలో వైసీపీ అభ్యర్థి సుధా డాక్టర్ కాగా, ఆమెపై మొదటిసారిగా పోటీ చేస్తున్న రోషన్న ఇంజనీర్‌గా పనిచేశారు. ఆయన తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. బద్వేలు స్థానం బీజేపీకి కేటాయించడంతో విధిలేని పరిస్థితుల్లో ఆయన బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మొదటి నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రచారంలో ఉండి, ఆయన కూడా ప్రచారం చేపట్టి టికెట్ పై నమ్మకంతో ఉండడం తీరా బీజేపీ నుండి పోటీ చేయాల్సి రావడం కొంత ఇబ్బందికరంగా మారినా ఆయన మొక్కవోని విశ్వాసంతో ముందు సాగుతున్నారు. ఆయనకు టీడీపీ నేతలందించే సహకారం మరికొంత ఉండాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యావంతుడుగా నియోజకవర్గంలో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. అందుకు తగ్గట్టు కష్టపడుతున్నారు. మరి కూటమిలోని పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేస్తే ఆయన సంకల్పం నెరవేర్చి అసెంబ్లీకి పంపించే అవకాశాలు ఉంటాయి.మరో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన రైల్వేకోడూరు పోటీ ఆసక్తికరంగా మారింది. ఇక్కడ ఇప్పటికి నాలుగు సార్లు గెలుపొందిన కొరముట్ల శ్రీనివాసులతో ఈ సారి కొత్త అభ్యర్థిగా సర్పంచ్ ఫైట్‌కు దిగారు. శ్రీనివాసులు మూడుసార్లు సాధారణ ఎన్నికల్లోను, ఒకసారి ఉప ఎన్నికలోను గెలుపొంది వరుస విజయాలను కొనసాగిస్తూ డబుల్ హ్యాట్రిక్‌పై గురిపెట్టి ఎన్నికల కసరత్తు చేస్తున్నారు. ఈయనపై జనసేన అభ్యర్థిగా ముక్కావారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ పోటీ చేస్తున్నారు. ఒకప్పటి తెలుగుదేశం కంచుకోట అయిన రైల్వే కోడూరులో 2004 నుంచి ఆ పార్టీ వరుస పరాజయాల పాలవుతోంది. ఈసారి రైల్వే కోడూరు గెలిచి తీరాలన్న సంకల్పంతో ఉన్న టీడీపీకి అక్కడ టికెట్ కేటాయించలేదు. కాకపోతే టీడీపీ కూటమి అభ్యర్థిగా జనసేన నుండి అరవ శ్రీధర్ మొదటిసారి పోటీ చేస్తున్నారు. ఇక్కడ సాంప్రదాయంగా టీడీపీకి బలమైన ఓట్లు ఉన్నాయి. ఇందుకు తోడు కూటమి పార్టీల నేతలు అందరూ రెట్టింపుతో కష్టపడితేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయి. మరి ఆ వైపుగా అందరూ కలిసి పనిచేస్తే అరవ శ్రీధర్ అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు అవకాశం ఉంటుంది. ఇలా నలుగురు కొత్త అభ్యర్థులు అసెంబ్లీ బరిలో దిగారు. మరి వీరిలో అదృక్షా అనే యోగం ఎవరిని వరిస్తుందో చూడాలి.

# రఘురామరాజుకు తప్పని చిక్కులు

ఏలూరు, ఏప్రిల్ 30, నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంది.. కానీ మొన్నటి వరకూ నరసాపురం పార్లమెంటు సభ్యుడిగా ఉన్న రఘురామ కృష్ణరాజు తన నోటితోనే రాజకీయాల్లో హీరో అయ్యారంటారు కొందరు. విలన్ గా మారాటంటారు మరికొందరు. అయితే ఆయన వ్యక్తిగత విషయం. ఏ పార్టీలో ఉండాలి? ఎవరిపై విమర్శలు చేయాలన్నది ఆయన పర్సనల్ ఇష్యూ. 2019 ఎన్నికల్లో తొలుత టీడీపీలో చేరి చివరి నిమిషంలో వైసీపీలో చేరి నరసాపురం వైసీపీ పార్లమెంటుకు పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఎంపీగా గెలిచిన ఏడాదిలోపే వైసీపీ అధినేత జగన్ తో శత్రుత్వం పెంచుకున్నారు. ఆ విషయాలను గురించి ఇప్పుడు ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన పనిలేదు. తర్వాత తనకు పార్టీలు పిలిచి సీటు ఇస్తాయని భావించిన రఘురామ కృష్ణరాజుకు బీజేపీ షాకిచ్చింది. నరసాపురం పార్లమెంటు టిక్కెట్ మాత్రం ఇవ్వలేదు. ఆయన పేరును అస్సలు పరిగణనలోకి కూడా తీసుకోలేదు. డబ్బుకు డబ్బు... సామాజికవర్గానికి సామాజికవర్గం ఉన్నప్పటికి కూడా ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదంటే వాళ్లకున్న ఇన్‌ఫర్మేషన్ వేరే విధంగా ఉంటుందన్నది పార్టీ నేతలే నేరుగా చెబుతున్నారు. ఆయన రాజుగారి దర్పంతో తనను అందరూ గౌరవించాలని కోరుకోవడంలో తప్పు లేదు కానీ .. తాను అందరిపై ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని భావించడమే పెద్ద తప్పు అని సొంత సామాజికవర్గానికి చెందిన నేతలే అంగీకరిస్తున్నారు. అందుకే రఘురామ కృష్ణరాజును బీజేపీకి దూరంగా పెట్టిందని చెబుతున్నారు. తనకు టిక్కెట్ రాకపోవడానికి వైసీపీయే కారణమంటూ ఆయన చెప్పినా వినేవారు ఎవరూ లేరిక్కడ అంటున్నారు. చివరకు ఆయన కోరిక ఫలించింది. చంద్రబాబు ఎంత ప్రయత్నించినా నరసాపురం టీడీపీకి ఇవ్వడానికి బీజేపీ అంగీకరించపోవడంతో చివరకు ఉండి అసెంబ్లీ టిక్కెట్ ను రఘురామ కృష్ణరాజుకు ఇచ్చారు. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని ఆయన ఈనిర్ణయం తీసుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజును పిలిచి సంప్రదింపులు జరిపి, ఏ పరిస్థితుల్లో ఆయనకు టిక్కెట్ ఇవ్వాల్సి వస్తుందో వివరించిన చంద్రబాబు రామరాజుకు రాజకీయ భవిష్యత్ పై హామీ ఇవ్వడంతో ఆయన అంగీకరించారు. అంతటితో సమస్య పూర్తయిందనుకున్నా రఘురామ కృష్ణరాజుకు ఇప్పుడుకొత్త సమస్య తలెత్తింది. ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. నిజానికి ఆయనను తన సామాజికవర్గం పెద్దలతో బుజ్జగించి పోటీనుంచి తప్పుకునే ప్రయత్నం రఘురామ కృష్ణరాజు చేయాల్సి ఉండింది. కానీ రఘురామ కృష్ణరాజు అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. ఆయనపై కూడా మండిపడ్డారు. వైసీపీ నుంచి శివరామరాజు ప్యాకేజీ తీసుకుని తనను ఓడించడానికి పోటీలో ఉన్నారంటూ మండిపడ్డారు. ఉండి నియోజకవర్గంలో క్షత్రియ సామాజికవర్గీయులు ఎక్కువ. ఏ పార్టీ నుంచి గెలిచినా ఇక్కడ రాజులే గెలుస్తూ వస్తున్నారు. నియోజకవర్గం ఏర్పడిన 1952 నుంచి ఇప్పటి వరకూ జరిగిన పదహారు సార్లు ఎన్నికల్లోనూ రాజులే గెలిచారు. అయితే వివిధ పార్టీల నుంచి గెలిచారు. మరోవైపు ఇక్కడ టీడీపీ స్ట్రాంగ్ ఉంది. గతంలో కాంగ్రెస్ బలంగా ఉండేది. కానీ రఘురామ కృష్ణరాజు పోటీ చేస్తుండటంతో పాటు 2009, 2014లో వరసగా టీడీపీ నుంచి గెలిచిన శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండటంతో ఖచ్చితంగా టీడీపీ ఓట్లకు గండి కొడతారన్నది మాత్రం వాస్తవం. అంటే ఎంత మేరకు శివరామరాజు టీడీపీ అభ్యర్థి రఘురామ కృష్ణరాజుకు నష్టం చేకూరుస్తారు? ఈ లోపు ఆయనను పోటీ నుంచి విరమింప చేస్తారా? అన్నది మాత్రం చూడాల్సి ఉంది.

## చంద్రబాబు సంచలన నిర్ణయం..

## టీడీపీ నుంచి ఆరుగురు ముఖ్య నేతలు సస్పెండ్

విజయవాడ, ఏప్రిల్ 30, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద తప్పలేదు. ముఖ్యంగా తెలుగు దేశం పార్టీకి ఈ తలనొప్పి ఎక్కువగా ఉంది. పలు నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు.. నామినేషన్లను ఉపసంహరించుకోలేదు. దీంతో టీడీపీ ఆరుగురు నేతల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటనను విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఆరుగురు నేతలపై సస్పెన్షన్ వేటు పడింది.సివేరి అబ్రహం (అరకు నియోజకవర్గం), మీసాల గీత (విజయనగరం నియోజకవర్గం), పరమట శ్యాంసుందర్ (అమలాపురం నియోజకవర్గం), ముడియం సూర్యచంద్రరావు (పోలవరం నియోజకవర్గం), వేటుకూరి వెంకట శివరామరాజు (ఉండి నియోజకవర్గం), జడ్డా రాజశేఖర్ (సత్యవేడు నియోజకవర్గం)ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. అధిష్టానం సిటీ ఇవ్వకపోవడంతో ఆయా నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియటంతో ఆయా అభ్యర్థులపై సస్పెన్షన్ వేటు పడింది.తెలుగు దేశం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.. నియోజకవర్గాలవారీగా ఎన్నికలకు సమన్వయకర్తలుగా నియమించారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఎన్నికల సమన్వయకర్తగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని పార్టీ నియమించింది. 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తల్ని నియమిస్తూ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. మంత్రాలయానికి పాలకుర్తి తిక్కారెడ్డి, వెంకటగిరికి వూకా విజయ్‌కుమార్, మదనపల్లికి చమర్తి సురేష్‌రాజు, మడకశిరకు గుండుమల తిప్పేస్వామి, రంపచోడవరానికి వంతల రాజేశ్వరి, ప్రొద్దుటూరుకు చదిపిరాళ్ల శివనాథరెడ్డి, పుంగనూరుకు మన్నె సుబ్బారెడ్డి, నంద్యాలకు ఏరాసు ప్రతాపరెడ్డి, మార్కాపురానికి మాగుంట రాఘవరెడ్డి, పాడేరుకు బుద్దా నాగజగదీష్, పాణ్యంకు మల్లెల రాజశేఖర్, రాప్తాడుకు గోనుగుంట్ల విజయ్‌కుమార్‌లను ఎన్నికల సమన్వయకర్తలుగా నియమించారు. చీపురుపల్లికి గద్దె బాబూరావు, కుచ్చర్లపాటి త్రిమూర్తులురాజును, రాజంపేటకు జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చమర్తి జగన్మోహన్‌రాజు, పోలి సుబ్బారెడ్డిని సమన్వయకర్తలుగా నియమించారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నందికొట్కూరులో కలిశారు. నూజివీడు నుండి రెబల్ అభ్యర్థిగా పోటీకి దిగిన వెంకటేశ్వరరావు గారు నేడు తన నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. మరోవైపు డోన్ సభలో చంద్రబాబు ప్రసంగం అనంతరం ప్రజలకు అభివాదం చేస్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బారికేడ్లు దాటుకుని ఏకంగా ఆయన వాహనంపైకి ఎక్కారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే వారిని అడ్డుకున్నారు. చంద్రబాబు పర్యటన సమయంలో భద్రతా వైఫల్యం కనిపించింది.

# సున్నితమైన అంశాలతో రెచ్చగొడుతున్న నేతలు

దేశంలో రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలపై ప్రజల్లో వాడీ వేడి చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడం ద్వారా దేశాన్ని రిజర్వేషన్ల రహిత దేశంగా చేయాలనేదే బిజెపి లక్ష్యమని ఆరోపించిన విషయంలో తెలిసిందే. దీనితో పా టు 2025 నాటికి ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లవుతుందని, అప్పటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేష న్లు రద్దు చేయాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని సంచల న వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడి చేయడానికి కుట్ర చేస్తోందని మండిపడ్డారు. 400సీట్లు సాధించడం ద్వారా రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడిచేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల క్షేత్రంగా దేశ మూలవాసులైన ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని నిర్ణయించారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రధాని మోదీ, అమిత్‌షా ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించా రు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకు రారనీ, రిజర్వేషన్లు రద్దు చేస్తే, హైందవులంతా ఒకటే అనే భావన కలుగుతుందని ఆ పార్టీ భావిస్తోందన్నారు. ఇవాళ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు.సార్వత్రిక ఎన్నికల కు మరో రెండు వారాలే గడువు ఉండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు రోజుకో సున్నితమైన అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల్లో తీవ్ర చర్చ లేపుతున్నాయి. ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతూ ఓటర్లను ఆకర్షించే ప్ర యత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభు త్వం ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ వంటి అం శాలను బిఆర్‌ఎస్ లేవనెత్తడంతోపాటు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లు చేసుకున్నారు. తాజాగా రిజర్వేషన్లు రద్దు అంశాన్ని కాం గ్రెస్ తెరపైకి తీసుకువచ్చింది. రిజర్వేషన్ల రద్దు అం శాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా పరిగణించి కౌం టర్ ఇస్తున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హైదరాబాద్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కీలక వ్యాఖ్యలు చేశా రు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందని సంచలనం వ్యాఖ్యానించారు. ఇలా ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన రోజుకో సున్నితమైన అంశంతో రాష్ట్ర రాజకీయాలు వేడుకుతున్నాయి.ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కలిసి రిజర్వేష న్లు తీసేయాలని కుట్రలు చేస్తున్నాయని హస్తం పా ర్టీ నాయకులు ఆరోపిస్తున్న తరుణంలో ఆర్‌ఎస్‌ఎస్ చీ ఫ్ మోహన్ భగవత్ స్పందించారు. తమపై జరుగుతు న్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. అవసరం ఉన్నంత వరకు రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనన్నారు.ఈ నేపథ్యంలో బిజెపి ఎన్నికల్లో గెలిస్తే రిజర్వేషన్లు తొలిగిస్తుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సంస్థ చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు. హస్తం పార్టీ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వేళ తమపై తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ ఉపయోగించి తప్పుడు వీడియోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. సమాజంలో భేదభావాలు పోయే వరకు రిజర్వేషన్లు ఉండాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సమాజంలో వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉపయోగించాలని హితవు పలికారు.లోక్‌సభ ఎన్నికల వేళ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని, హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా అడ్డుకోగలుతామని, డీలిమిటేషన్‌లో రాష్ట్రానికి అన్యాయం జరగకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. 12 స్థానాల్లో గెలిపిస్తే.. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా, బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకొగలగుతామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసే అరాచకాలను అడ్డుకోవాలంటే.. బిఆర్‌ఎస్ పార్టీ 12 స్థానాల్లో విజయం సాధించాలని అన్నారు.ఎండాకాలంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది. రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య సవాళు – ప్రతిసవాళ్లు మంటలు రేపుతున్నాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు, సిఎం రేవంత్ రెడ్డి మధ్య రుణమాఫీకి సంబంధించిన మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బిఆర్‌ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన సవాల్ మాటల యుద్ధానికి దారి తీసింది. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, చేయకపోతే రేవంత్ రెడ్డి సిఎం పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఇటీవల హరీశ్ రావు గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి మరోసారి సవాల్ చేశారు. హరీశ్‌రావు అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి మలినం చేశారని పేర్కొంటూ హస్తం పార్టీ నేతలు పసుపు నీళ్లతో అమరవీరుల స్తూపాన్ని శుద్ధి చేశారు. బిఆర్‌ఎస్ నాయకులు అమరవీరులకు నివాళులర్పిస్తూ చల్లిన పూలను కాంగ్రెస్ నేతలు చిందరవందరగా ఊడ్చారు.

# సొంతూరుకు వెళ్లేదెలా...

విజయవాడ, ఏప్రిల్ 30, వేసవి సెలవులు వచ్చేశాయి... దీంతో పాటు ఏపీలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేందుకు తెలంగాణ నుంచి జనం రెడీ అవుతున్నారు. అయితే ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకుందామనుకుంటే ఆర్టీసీ, రైలు టిక్కెట్లన్నీ బుక్ అయిపోయాయి. రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంది. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు లేవు. అదనపు బస్సులు వేస్తే తప్ప సీట్లు దొరకని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయివేటు బస్సులు తడాఖా చూపుతున్నాయి. ఏపీలో పలు నగరాలకు వెళ్లే ధరలను అమాంతంగా పెంచేశాయి. సీట్లన్నీ అయిపోవడంతో... ప్రధానంగా మే 10 వతేదీన వెళ్లేందుకు హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల నుంచి అనేక మంది సొంత ప్రాంతాలకు బయలుదేరుతున్నారు. ఒకవైపు ఓటు హక్కు వినియోగించుకోవడానికి, మరొక వైపు వేసవి సెలవుల్లో సొంత ఇంటివద్ద పిల్లలతో కొన్ని రోజులు గడుపుదామని కోరుకుంటున్నారు. కార్మికుల నుంచి ఉద్యోగుల వరకూ అందరూ ఏపీ బాట పట్టారు. అయితే ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ కావడంతో ప్రయివేటు బస్సులలో వెళ్లేందుకు ట్రావెల్స్ సంస్థల వద్దకు జనం క్యూ కడుతున్నారు. ప్రయివేటు బస్సుల కార్యాలయాలకు వెళితే రెండు టిక్కెట్లు అయితే కొంత తగ్గిస్తున్నారు. ఒక టిక్కెట్ అయితే మాత్రం తగ్గించేది లేదని చెబుతున్నారు.. ఏపీకి వెళ్లడానికే కాదు తిరిగి వచ్చేందుకు కూడా ఆర్టీసీ, రైళ్లలో సీట్లన్నీ అయిపోవడంతో తిరుగు ప్రయాణానికి కూడా ప్రయివేటు బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అయితే వాళ్లు చెప్పే ధరలను చూసి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక టిక్కెట్ ధరను నాలుగు రెట్లకు పెంచేశారు. ఐదు వందల రూపాయల టిక్కెట్ ధరను రెండువేలు చెబుతున్నారు. ఇక్కడి నుంచి విజయవాడ వెళ్లాలంటే వెయ్యి రూపాయలు ధర చెల్లించాల్సిందేనంటున్నారు. విశాఖ పట్నానికి రెండున్నర వేల నుంచి మూడు వేల రూపాయల వరకూ ధర చెబుతున్నారు. దీంతో సొంత వాహనాలు బెటర్ అన్న నిర్ణయానికి వచ్చి టిక్కెట్ బుక్ చే?సుకోకుండా వెనుదిరిగి వెళుతున్నారు. ప్రయివేటు బస్సుల దోపిడీపై ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని అనేక మంది డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీలో గాజు గ్లాసు రచ్చ...

విజయవాడ, ఏప్రిల్ 30, ఆంధ్రప్రదేశ్ లో జనసేన గుర్తు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారుతోంది. నామినేషన్ల ఉపసంహహరణ గడువు ముగియడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడిన వారికి రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయింటారు. ఫ్రీ సింబల్స్ లో ఉన్న వాటిని అభ్యర్థులకు ఎంచుకునే అవకాశం కల్పించారు. ఒక గుర్తు కోసం ఎక్కువ మంది పోటీ పడితే డ్రా తీసి గుర్తు కేటాయించారు. అయితే ఇలా కేటాయించిన సింబల్స్ లో కొన్ని నియోజకవర్గాల్లో గాజు గ్లాస్ గుర్తు ఉంది. విజయనగరంలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. ఎన్నికల సంఘం ఆ గుర్తును జనసేన పార్టీకి రిజర్వ్ చేసిందని ఇండిపెండెంట్లకు ఇవ్వకూడదని టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పారు.అయితే అలాంటి ఆదేశాలు తమకు రాలేదని.. చెప్పి రిటర్నింగ్ అధికారి గాజు గ్లాస్ గుర్తు కేటాయించార. అలాగే జగ్గంపేటలో జనసేన పార్టీకి చెందిన సూర్యచంద్ర ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. ఆక్కడ కూడా ఆయనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. తాను జనసేన అభ్యర్థినేనని ఆయన ప్రచారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అక్కడ కూడా వివాదాస్పదమయింది. టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పినా రిటర్నింగ్ అధికారులు గుర్తుల కేటగిరిలో గ్లాస్ ఉందని చెప్పి కేటాయించారు. జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్. అయితే జనసేనకు గుర్తింపు లేకపోవడంతో ఆ గుర్తు ఫ్రీ సింబల్ కేటగిరిలో ఉంది. తర్వాత జనసేన పార్టీ విజ్ఞప్తి మేరకు ఆ గుర్తును జనసేన పార్టీకి కేటాయించారు. అయితే జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో స్వతంత్రులకు కేటాయిస్తారు. తిరుపతి లోక్ సభ ఉపఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చిన జనసేన ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ అక్కడ ఓ స్వతంత్ర అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తును దక్కించుకుని పోటీ చేశారు. అయితే ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించిన ఎన్డీఏ కూటమి నేతలు గాజు గ్లాస్ గుర్తును జనసేనకు రిజర్వ్ చేయాలని ఏపీలో జనసేనకు మాత్రమే కేటాయించాలని ఆ పార్టీ పోటీ చేయకపోతే ఎవరికీ కేటాయించవద్దని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు ఈసీ గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ కేటగిరిలో పెట్టినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొన్ని చోట్ల ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ కేటాయించడం వివాదాస్పదమవుతోంది.

నిజానికి గాజు గ్లాస్ సింబల్ ను రిజర్వ్ చేయకపోతే అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయించాల్సి ఉంది. కానీ అన్ని చోట్లా ఇలా కేటాయించినట్లుగా సమాచారం రాలేదు. నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. గుర్తుల కేటాయింపు తర్వాత ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది బరిలో ఉన్నారు. ఎవరికి ఏ గుర్తు అన్నది ప్రకటించే అవకాశం ఉంది. గాజు గ్లాస్ గుర్తుపై ఈసీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఒక వేళ రిజర్వ్ చేయకపోతే జనసేన పోటీ చేయని అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయిస్తారు. రిజర్వ్ చేస్తే ఇప్పటికే కేటాయించిన వారికి మార్పులు చేస్తారని అంచనా వేస్తున్నారు.

## ఓవైసీ నగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్

భైంసా నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భైంసా టౌన్ సిఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఓవైసీ నగర్ లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో సరైన పత్రాలు లేని 112 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని కంపల్సరిగా నడిపే వ్యక్తికి లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని టౌన్ సీఐ రాజారెడ్డి సూచించారు. ఈ కర్డెన్ సెర్చ్ ద్వారా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.

# అభివృద్ధి ప్రధాతలు దుద్దిల్ల శ్రీపాద శ్రీధర్ బాబులు

## గడ్డం వంశీని మూడు లక్షల మెజార్టీతో గెలిపించుకుంటాం

## కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు

కమాన్ పూర్ మంథని నియోజక వర్గం అంటేనే దుద్దిల్ల నియోజకవర్గ అని అలాగే గడ్డం వంశీని అత్యధిక మెజార్టీ మూడు లక్షలతో గెలిపించుకుంటామని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు.

సెంటినరీ కాలనీలో జరిగిన గడ్డం వంశీ ప్రచార సభలో కాంగ్రెస్ నేత శీను బాబుతో పాటు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ..

చిమలలో ఉంది సమైక్యత భావం కాకులలో ఉంది సంఘీభావం ఒక్క తల్లి బిడ్డ లాగా ఉన్న మన రెండు మండలాలలో ఎందుకు తారతమ్యాలు మనమంతా శ్రీపాద కుటుంబ సభ్యులమే మన విధానం కేవలం అభివృద్ధి మాత్రమే అని అన్నారు. గత పదేళ్ల రాక్షస పాలనలో మనం దేవుడిగా కొలిచే శ్రీపాద రావు విగ్రహాన్ని బసవాపూర్ లో నాశనం చేశారు అని పేర్కొన్నారు. ముస్త్యా లలో గడ్డపారలతో పెకిలించారు కానీ శ్రీపాద రావు మా గుండెల్లో నిలిచారు 10 సంవత్సరాల కాలంలో పుట్టిన గడ్డకు ఓటేసిన బిడ్డకు రెండించుల పైపులైన్ వేయలేని మూర్ఖులు రైతుల గురించి మాట్లాడితే ఎలా ఈ ప్రాంత రైతాంగం కోసం శ్రీపాద ఎల్లంపల్లిని నిర్మించి 2 టిఎంసీ ద్వారా గుండారం చేర్చి అక్కడి నుండి శుక్రవారం రిజర్వాయర్కు పంపించి కమాన్ పూర్ రామగిరి ముత్తారం మంథని మండలాలకు సాగునీరు అందించిన ఘనత శ్రీపాద కుటుంబానిదే అన్నారు.అంతేకాకుండా ఈ ప్రాంతంలో పండే ప్రతి గింజపై శ్రీపాద కుటుంబం పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది కొంతమంది సన్మాసులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దు అంటున్నారు అన్నారు.ఎందుకు ఓటు వెయ్యద్దు అని అడుగుతున్నాను పండించిన ప్రతి బస్తా మీద ఐదు కిలోల తరుగు పేరుతో తీయకుండా రైతుకు లాభం చేస్తున్నందుకు ఓటు వేయకూడదా ప్రతి మహిళను ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినందుకు ఓటు వేయకూడదా? ప్రతి ఇంట్లో ఉచిత లైటు వెలుగుతున్నందుకు ఓటు వేయకూడదా? ప్రతి ఇంట్లో 500 రూపాయలకే సిలిండర్ వస్తున్నందుకు ఓటు వేయకూడదా ప్రతి ఇంట్లో ఏ ఆపద వచ్చినా హాస్పిటల్ పరంగా 10 లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ ఇస్తున్నందుకు ఓటు వేయకూడద కొంతమంది సన్నాసులు మా సంగతేంది అని మాట్లాడుతున్నారు అని పేర్కొన్నారు. మీ సంగతి చెప్పే టైం దగ్గర్లోనే ఉంది మీరు చేసిన హత్యాకాండలపై సప్లమెంటరీ ఛార్జ్ సీటు వేసి మిమ్మల్ని చిప్పకూడు తినిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మేము తీసుకుంటాము అని హెచ్చరించారు. మా నాయకులు మీలాంటి వెధవల గురించి ఆలోచించే అంత టైం లేదు కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గా మేం జరిగిన తప్పులపై తప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూ మీ అటువంటి వారిని కటకటాల్లోకి పంపిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజార్టీతోటి గెలిపించి శ్రీధర్ బాబు నాయకత్వాన్ని బలపరచాల్సిందిగా కోరనైనది.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య జిల్లా యూత్ అధ్యక్షులు జెమినీ గౌడు మంథని అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ రామగిరి మండల అధ్యక్షుడు రోడ్డ బాబు రామగిరి మండల ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమరయ్య మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఖండే పోషం నాగపల్లి ఎంపిటిసి తీగల స్వప్న సమ్మయ్య ఎంపీటీసీ కొప్పుల గణపతి కలవచర్ల ఎంపీటీసీ సందీప్ రామయ్య పల్లె సర్పంచ్ రజిత శ్రీనివాస్ ముస్త్యాల సర్పంచ్ లావణ్య నాగరాజు రామయ్య పల్లె ఉపసర్పంచ్ నరేష్ సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటన్ సత్యం పన్నూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆరు నిమిషాలకు పేటెంట్ అప్లికేషన్

ముంబై, ఏప్రిల్ 30, తమదైన ప్రోడక్ట్ పేటెంట్ హక్కు కోసం వచ్చే అప్లికేషన్స్ సంఖ్య బాగా పెరిగినట్లు పేటెంట్, డిజైన్ – ట్రేడ్‌మార్క్ విభాగం తెలిపింది. 2023–24లో లక్షకు పైగా పేటెంట్లను జారీచేసినట్టు అధికారులు వెల్లడించారు. సకాలంలో పేటెంట్ అప్లికేషన్స్ క్లియర్ చేస్తున్నట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం 2023–24లో, పేటెంట్, డిజైన్ ? ట్రేడ్‌మార్క్ విభాగం లక్షకు పైగా పేటెంట్లను జారీ చేసింది. ఈ సమాచారాన్ని కంట్రోలర్ జనరల్ ఉన్నత్ పండిట్ తెలిపారు. గతేడాది 1.03 లక్షల పేటెంట్లు జారీ చేశామన్నారు. పేటెంట్ అప్లికేషన్స్ సకాలంలో పరిష్కరిస్తున్నామనీ, దీని విషయంలో ఆలస్యం ఉండదనీ అయన తెలిపారు. అలాగే పేటెంట్ కోరిన 30 నెలల్లోనే 40 శాతం దరఖాస్తులను పరిష్కరించినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్‌అన్నిటినీ పరిష్కరించినట్లు కంట్రోలర్ జనరల్ చెబుతున్నారు. ఇప్పుడు విచారణ కోసం వచ్చిన ఏదైనా అప్లికేషన్ 30–36 నెలల్లో క్లియర్ అవుతుంది. అందువల్ల తదుపరి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం ఉండదు.ప్రతి సంవత్సరం పేటెంట్ల కోసం దరఖాస్తులు పెరుగుతున్నాయి. 2023–24లో, డిపార్ట్‌మెంట్ 90,300 పేటెంట్‌ల కోసం దరఖాస్తులను స్వీకరించింది. వీటిలో సైన్స్ ? టెక్నాలజీ రంగాలు మాత్రమే కాకుండా, భద్రతపై కూడా గణనీయమైన ప్రాధాన్యత ఉంది. పేటెంట్‌ల కోసం దరఖాస్తు చేస్తున్న వారిలో అత్యధిక సంఖ్యలో పరిశోధనలకు సంబంధించినవారే.దేశంలో ప్రతి ఆరు నిమిషాలకు ఒక టెక్నాలజీ సంబంధిత సంస్థ లేదా వ్యక్తి పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటారని వాణిజ్యం ? పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలో తెలియజేసింది. 2023లో, ఆల్ టైమ్ అత్యధికంగా 90,300 పేటెంట్ దరఖాస్తులు వచ్చాయి. పేటెంట్ కార్యాలయం గత ఒక సంవత్సరంలో (మార్చి 15, 2023 నుండి మార్చి 14, 2024 వరకు) లక్షకు పైగా పేటెంట్లను జారీ చేసింది.పేటెంట్ అనేది ఒక నిర్దిష్ట ఉత్పత్తి, ఆవిష్కరణ, రూపకల్పన, ప్రక్రియ లేదా సేవ కోసం ఒక వ్యక్తి లేదా సంస్థకు ఇచ్చే చట్టపరమైన హక్కు. ఇది ఒక రకమైన అధికారాన్ని ఇస్తుంది. దానిని పొందిన తర్వాత, పేటెంట్ హోల్డర్ అనుమతి లేకుండా ఏదైనా ఇతర వ్యక్తి లేదా సంస్థ దానిని ఉపయోగిస్తే, అది చట్టపరమైన నేరంగా పరిగణిస్తారు.

# మొబైల్ లో పోలింగ్ లోకేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30, దేశవ్యాప్తంగా 2024 లోక్సభ ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా.. త్వరలోనే ఎన్నికల హడావుడి జోరందుకోనుంది. మే 13న.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. తెలంగాణలో కూడా లోక్సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో.. ఓటింగ్ కోసం కేటాయించిన పోలింగ్ బూత్ను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ వివరాలను ఇక్కడ తెలుసుకోండి..సాధారణంగా ఓటర్ ఐడీ కార్డు అని పిలిచే ఎలక్షన్ ఫోటో ఐడీ కార్డు (ఈపీఐసీ).. భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) జారీ చేసిన ప్రత్యేకమైన 10 అంకెల ఆల్ఫా–న్యూమెరిక్ కోడ్ను కలిగి ఉంటుంది. ఈ కోడ్ మీ ఓటరు రిజిస్ట్రేషన్ స్టేటస్ని రుజువుగా పనిచేస్తుంది. ఇది.. మీ ఓటర్ ఐడీ కార్డు ముందు భాగంలో ప్రముఖంగా కనిపిస్తుంది. ప్రత్యామ్నాయంగా నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్వీఎస్పీ) నుంచి కూడా దీనిని పొందవచ్చు.ఈపీఐసీ నెంబర్ని ఆన్లైన్లో పొందేందుకు.. ఎన్వీఎస్పీ అధికారిక పోర్టల్లోకి వెళ్లండి. సర్వీస్ సెక్షన్ని చూడండి. సెర్చ్ బై డీటెల్స్ లేదా సెర్చ్ బై మొబైల్ ఆపన్షన్స్ మీకు కనిపిస్తాయి.సెర్చ్ బై డీటెల్స్ ఆప్షన్ని ఎంచుకుంటే.. మీ బేసిక్ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి, సెర్చ్ కొడితే.. మీ ఈపీఐసీ కోడ్ కనిపిస్తుంది. లేదా.. సెర్చ్ బై మొబైల్ ఆప్షన్ని ఎంజుకుంట.. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఇవవాలి. సెండ్ ఓటీపీ బటన్ ప్రెస్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్కి ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేస్తే.. మీ ఈపీఐసీ నెంబర్ కనిపిస్తుంది.ఈపీఐసీ నెంబర్ వచ్చిన తర్వాత..వశ్రీవఇబినీతీజీశ్రీబవజీతీఇ్చష్ట్ర.వఇతి.ఱనీల. వెబ్సైట్లోకి వెళ్లండి. మీ ఈపీఐసీ కోడ్తో పాటు రాష్ట్రం పేరు, క్యాప్చా కోడ్ని ఎంటర్ చేయండి. సెర్చ్ మీద క్లిక్ చేయండి. మీ బోలింగ్ బూత్ వివరాలు స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఇలా.. 2024 లోక్సభ ఎన్నికలు, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కోసం మీ పోలింగ్ బూత్ వివరాలను ముందే తెలుసుకుని.. ప్లాన్ చేసుకోండి. ఓటు వేసేందుకు పోలింగ్ బూత్కు వెళ్లేడప్పుడు.. మీ ఓటర్ ఐడీ లేదా ఆధార్ కార్డు తీసుకెళ్లడం మర్చిపోకండి. 2024 లోక్సభ ఎన్నికలు 7 దశల్లో జరగనున్నాయి. ఫలితాలు.. జూన్ 4న వెలువడనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ఫలితాలు కూడా అప్పుడే బయటకి వస్తాయి.

# బీజేపీలో కొనసాగుతున్న చేరికలు

కరీంనగర్ భారతీయ జనతా పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నుండి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేసిన పత్తిపాక సురేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ బండి సంజయ్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన పిస్క వెంకటేశ్, బుదారం సదానంద్, బీమని నగేశ్, కొంపల్లి మురళి, గుడ్ల సురేష్ కుమార్, శ్రీధర్, దాసరి వెంకటేశ్, ఆడెపు లక్ష్మణ్, సత్యవికాస్, బలుసాని అనిల్, తుపాకుల రమేశ్, శివపురం శ్రీనివాస్, బోగ కనకయ్య, శ్రీరాం విష్ణు, బూర పవన్, పల్లె ప్రశాంత్ తదితరులు బీజేపీలో చేరారు.

అట్లాగే కరీంనగర్ లోని లక్ష్మీ నగర్ 31వ డివిజన్ కు చెందిన మాజీ కాంగ్రెస్ నేత వి.కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఈరోజు బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. వీరిలో వి.నర్సింహరాజు, బి.నవీన్, కె.నాగరాజు, జి.సాయికిరణ్, జి.మణిదీప్, జి.సాయి క్రిష్ణ, జి.సాయి కుమార్, జి.శివ, పి.అంజి, పి.శ్రీనివాస్, ఎండీ.హస్సన్ అన్సార్, టి.నిరంజన్, ఏ.అరుణ్, మీనార్ ఖాన్, వి.రాకేశ్ తదితరులు బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు?ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు? నారాయణసహా పలువురు నాయకులు సైతం ఎంపీ కార్యాలయానికి వచ్చి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.

# పెద్దపల్లిలో 'బిగ్ ఫైట్' లో బాస్ ఎవరో. ?

## పెద్దపెల్లి గడ్డపై 'పెద్దన్న'గా నిలిచేదేవరో ..
## సింగరేణి అండ.. ఎవరికో పూదండ
## బొగ్గు గని కార్మికులే గెలుపు ఓటముల నిర్ణేతలు
## పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గ ముఖచిత్రం

కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా పోరాటాల గడ్డ పెద్దపల్లి ఎంపీగా గెలిచి పార్లమెంటు లో అడుగుపెట్టేది ఎవరో త్రిముక పోటీలో పెద్దపల్లి నాయకుడు ఎవరు కారున్నారో చూడాల్సిందే.

విప్లవ వీరులను అందించిన పెద్దపల్లి లోకసభ స్థానానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది వామపక్ష ఉద్యమానికి ఊపిరిలోదిన సోదరులు కిషన్ జి వర మల్లోజుల కోటేశ్వరరావు మల్లోజుల వేణుగోపాలరావు పెద్దపెల్లి బిడ్డలే వీరే కాకుండా అనేకమంది అగ్ర నేతలుగా ఎదిగారు. సింగరేణి బొగ్గు గనులు, పచ్చని పొలాలు, తెలంగాణ సాగు దశను మార్చే కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు, ఎన్టీపీసీ, సిమెంట్ పరిశ్రమలు, యూరియా కర్మాగారం.. ధర్మపురి, కాళేశ్వరం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నెలవు పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం. నైసర్గికంగానే కాకుండా రాజకీయంగానూ విభిన్నత, వైవిధ్యం దీని సొంతం. తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువైన ఈ నియోజకవర్గం ఇచ్చే తీర్పుపై ఆసక్తి నెలకొంది.

పెద్దపల్లి లోకసభ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నియోజకవర్గం కాక ఫ్యామిలీకి కంచుకోట కాగా, గత రెండు పర్యాయాలు కారు జోరు చూపించింది. ఈసారి కారు జోరుకు బ్రేకులు వేసేందుకు హస్తం పార్టీ కాక మనుమడు, ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణను పెద్దపెల్లి లోక్సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. బీఆర్ఎస్ కూడా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దింపగా, బిజెపి పార్టీ కూడా గోమాస శ్రీనివాస్ ను రంగంలోకి దించింది. దీంతో ఈ నియోజకవర్గంలో పోరు ఆసక్తికరంగా మారింది. ఈసారి ఎలాగైనా పూర్వ వైభవాన్ని సాధించాలని హస్తం పార్టీ కసితో పనిచేస్తుండగా.. అధికార పార్టీకి దీటుగా బీఆర్ఎస్ మరోవైపు బిజెపి వ్యూహ ప్రతి వ్యూహాలతో ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి లోకసభ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. సింగరేణి కార్మికుల ప్రభావం అధికంగా ఉండే ఈ సెగ్మెంట్లో గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీదే హవా కొనసాగుతోంది.

గత పదేళ్ల క్రితం వరకు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ పెద్దపల్లి నియోజకవర్గాన్ని భారీ విక్టరీతో తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. మరోవైపు బిజెపి కూడా ప్రధాని మోదీ చెరిస్మాతో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. మొత్తానికి మూడు పార్టీలు కూడా తగ్గేదిలే అన్నట్లుగా ఎత్తుకు పైఎత్తులతో రాజకీయాన్ని రక్తి కట్టిస్తున్నాయి. పెద్దపెల్లి, మంచిర్యాల, జగిత్యాల నియోజకవర్గం పరిధిలో విస్తరించిన ఈ లోకసభ నియోజకవర్గం పరిధిలో పెద్దపెల్లి, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, ధర్మపురి, రామగుండం, మంథని శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి.

పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గ పరిధిలో 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన 2023 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఈ ఏడు శాసనసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం ఈ ఏడు నియోజకవర్గాల పరిధిలో 6 లక్షల 82 వేల 33 ఓట్లు సాధించి తిరుగులేని ఆదిపత్యాన్ని చెలాయించింది కాంగ్రెస్ పార్టీ. కాగా ప్రధాన ప్రతిపక్షం బి ఆర్ ఎస్ పార్టీకి 3 లక్షల 36 వేల 374 వేల ఓట్లు వచ్చాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగిన పెద్దపల్లి లో గత శాసనసభ ఎన్నికల్లో పూర్తి రివర్స్ ఫలితాలు వచ్చాయి. ఈసారి ఎలాగైనా గెలవాలని కలలుగంటున్న బిజెపికి గత శాసనసభ ఎన్నికల్లో ఏడు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 79 వేల 418 ఓట్లు మాత్రమే వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయాలను సాధించగా, పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితిలో మార్పు వచ్చిందనే ఆశతో ప్రతిపక్ష పార్టీలు పోటీకి రెడీ అవుతున్నాయి. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరగా, సీనియర్ నేత మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి రంగంలోకి దించింది.

ఇక ఎప్పటినుండో ఎంపీ కావాలని కలలు కంటున్న గోమాస శ్రీనివాస్ ను బరిలోకి దింపింది బిజెపి. ఇక ఈ రెండు పార్టీలకు దీటుగా ఆర్థిక బలం.. రాజకీయ నేపథ్యం ఉన్న కాక మనవడు, చెన్నూరు శాసనసభ ఎమ్మెల్యే వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణను ఈ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించింది. పెద్దపెల్లి నియోజకవర్గ పరిధిలో సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్ టి పి సి, సిమెంటు పరిశ్రమలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులే గెలుపు ఓటమి లను ప్రభావితం చేస్తారు. ప్రస్తుతం ఈ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండటంతో ఆ పార్టీలో గెలుపు ధీమా ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ దూకుడుకు కళ్లెం వేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్క స్కెచ్ వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలనే టార్గెట్ తో సీనియర్ నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కొప్పుల ఈశ్వర్ అనూహ్యంగా గత ఎన్నికల్లో ధర్మపురి శాసనసభ నియోజకవర్గ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ చేతిలో ఓడిపోయారు. సింగరేణి కార్మికుడైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గ పరిధిలో బందు వర్గం, మిత్రులు, అనుచర వర్గం భారీగా ఉంది. గతంలో ఆయన ప్రాతినిధ్యం వహించిన మేడారం నియోజకవర్గ పరిధిలో భాగమైన రామగుండం, ధర్మపురి నియోజకవర్గంలో అభిమానులు ఉన్నారు. దీంతో కోల్ బెల్టు వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి ఓటు బ్యాంకు బలంగా ఉండటంతో గెలుపు పై ఆశలు పెట్టుకుంటుంది. తనకున్న విస్తృత పరిచయాలు తనను గెలిపిస్తాయని నమ్మకంతో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ధీమాగా ఉన్నారు. ఈ ఏడు నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంతో హస్తం జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ బలంగా నమ్ముతున్నారు.

బలమైన ఆర్థిక నేపథ్యం.. ఘనమైన రాజకీయ వారసత్వం ఉన్న గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేసి అసెంబ్లీ ఎన్నికల ఊపును కొనసాగిస్తామని కాంగ్రెస్ అంటుంది. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తనయుడైన వంశీకృష్ణ తన తాత దివంగత నేత గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసత్వానికి తోడుగా.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారు. తన తాత, తండ్రి ఇద్దరూ ఈ నియోజకవర్గ ఎంపీలుగా ఉండటం తోనే అప్పట్లో వాళ్ళు తెచ్చిన పథకాలు, నిధుల తోనే స్పష్టమైన ముద్ర వేశారని గడ్డం వంశి చెబుతున్నారు. ఈ

పెద్దపెల్లి లోకసభ నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండటం తో పాటు, ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికలలో కాంగ్రెస్ అనుబంధ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలవడం కాంగ్రెస్ కు అడ్వాంటేజ్ గా చెబుతున్నారు. ఇదే సమయంలో బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ చీల్చే ఓట్లు కూడా ఈ నియోజకవర్గంలో కీలకంగా మారాయి. 1993 నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన గోమాత శ్రీనివాస్ 2009లో కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడ్డారు. అప్పట్లో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 2 లక్షల64 వేల 731 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన గోమాస మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు శాసనసభ నియోజకవర్గ స్థానాన్ని ఆశించారు. టికెట్టు దక్కకపోవడంతో సంతృప్తితో కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరారు. పార్లమెంట్ పరిధిలో 15 లక్షల 94, వేల 392 ఓట్లు ఉండగా, అందులో గోమాత శ్రీనివాస్ సామాజిక వర్గమైన మహావీర్ నేతకాని ఓట్లు 2 లక్షల 25 వేల 875 ఓట్లు ఉన్నాయి. ఈ ఓటు బ్యాంకు తనకు కలిసి వస్తుందని గోమాస ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ సామాజిక వర్గ ఓట్లతో పాటుగా, ఇతర వర్గాలకు చెందిన ఓట్లను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో పడ్డారు. ప్రస్తుతం పోటీ పడుతున్న అభ్యర్థులు నేతకాని మాల సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఇందులో మాదిగ సామాజిక వర్గం ఎవరు వైపు మొగ్గు చూపుతోందనేది ఆసక్తికరంగా మారింది. పెద్దపల్లి లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో.. రామగుండం, బెల్లంపల్లి, చెన్నూరు, మంథని నియోజకవర్గాల్లో అత్యధికంగా సింగరేణి కార్మిక కుటుంబాలున్నాయి. అభ్యర్థుల గెలుపోటములను వీరి ఓట్లే నిర్దేశిస్తాయి. సింగరేణి కార్మిక కుటుంబాలు ఏళ్లుగా ఎదురు చూస్తున్న అంశం వారసత్వ ఉద్యోగాలు. గత అసెంబ్లీ 2018 ఎన్నికల్లోనూ దీనిపై ప్రచారం చేసి టిఆర్ఎస్ ఓటర్లను ఆకర్షించింది. కానీ వారసత్వ ఉద్యోగాలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సమస్య పెండింగ్‌లో ఉంది. దీంతో ఈ ఎన్నికల్లో ఇదే అంశాన్ని కాంగ్రెస్ ప్రచారాస్త్రంగా ఎంచుకుంది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన ఓటర్లు ఈసారి ఎలాంటి తీర్పునిస్తారో చూడాలి.

పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ స్థానాలు ఉన్నాయి. వీటిలో ధర్మపురి, చెన్నూరు, మందమర్రి శాసనసభ స్థానాలు ఎస్సీ రిజర్వుడు కాగా, రామగుండం, మంథని, పెద్దపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ లతో పెద్దపెల్లి లోక్సభ నియోజకవర్గంలో ప్రస్తుతం 17వ సారి పార్లమెంటరీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఏడు నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఓట్లు 15 లక్షల 94 వేల 392 ఓట్లు ఉన్నాయి. వీరిలో పురుషులు 7 లక్షల 87 వేల 140 ఓట్లు కాగా, మహిళల ఓట్లు 8 లక్షల 5 వేల 755 ఉన్నాయి. పురుషుల కన్నా 18 వేల 615 మహిళల ఓట్లే ఎక్కువగా ఉన్నాయి. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపెల్లి లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అన్నింటిని గెలుచుకొని క్లీన్ స్వీప్ చేసింది. 2019 పార్లమెంటరీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి బోర్లకుంట వెంకటేష్ నేత 4 లక్షల 41వేల 321 ఓట్లు సాధించి గెలుపొందగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆగం చంద్రశేఖర్ 3లక్షల 46వేల 141 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. బిజెపి అభ్యర్థి ఎస్. కుమార్ 92,066 ఓట్లు సాధించి తృతీయ స్థానాన్ని సరిపెట్టుకున్నారు.

# మే 8న కరీంనగర్ కు ప్రధాని మోదీ రాక?

## జిల్లా నేతలకు సమాచారం
## మోదీ సభ విజయవంతంపై బీజేపీ ఫోకస్
## సభను సక్సెస్ చేయాలని కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపు
## శక్తి కేంద్ర ఇంఛార్జీలతో సమావేశమైన సంజయ్

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచారం మేరకు? ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేములవాడలో పర్యటిస్తారు. ప్రధాని రాక సమాచారాన్ని అందుకున్న జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడ రానున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఎములాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 10 గంటలకు రాజన్న దర్శనాంతరం ఎములాడలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు హాజరై మోదీ ప్రసంగించేలా షెడ్యూల్ ను ఖరారు చేయనున్నారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో అధికారికంగా వెల్లడయ్యే అవకాశముంది.

మరోవైపు ఈరోజు ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంఛార్జీల సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్లు అనూప్, కాసర్ల ఆనంద్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రధాని మోదీ ఈనెల 8న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడలో బహిరంగ సభను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, సభను దిగ్విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త క్రుషి చేయాలని కోరారు.

అందులో భాగంగా ప్రధాని ఎన్నికల ప్రచార బహిరంగ సభాస్థలిని ఎంపిక చేసేందుకు రేపు మధ్యాహ్నం వేములవాడ వెళ్లనున్నారు. సభాస్థలి ఎంపిక అనంతరం జిల్లా, నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమై మోదీ సభ ఏర్పాట్లపై చర్చించనున్నారు.

## మెట్రో రూట్ మ్యాప్ రెడీ

హైదరాబాద్, ఏప్రిల్ 30 రాజధాని వాసులకు మెట్రో అధికారులు గుడ్ న్యూస్. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న మెట్రో ఫేజ్-2కి సంబంధించిన పనులు ఇక పరుగులెత్తనున్నాయి. ఫేజ్-2లో భాగంగా శంషాబాద్ విమానాశ్రయం మార్గంలో నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 14 కి.మీ మెట్రో మార్గాన్ని, నిర్మించనున్నామని, ఈ మార్గంలో మొత్తం 13 మెట్రో స్టేషన్లు రానున్నాయని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. నాగోల్ మెట్రో స్టేషన్‌తో ప్రారంభమై.. నాగోల్ చౌరస్తా, అల్కాపురి చౌరస్తా, కామినేని ఆసుపత్రి, ఎల్బీనగర్ కూడలి, సాగర్ రింగ్‌రోడ్డు, మైత్రీనగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట రోడ్ కూడలి, ఒవైసీ ఆసుపత్రి, డీఆర్‌డీవో, హఫీజ్ బాబానగర్, చాంద్రాయణగుట్ట ప్రాంతాల్లో కొత్త మెట్రో స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు.కొత్తగా రానున్న మెట్రో రైలు స్టేషన్లకు సంబంధించి వాటి పేర్ల ఖరారుకు ట్రాఫిక్ పోలీసులు, సాధారణ ప్రజల నుంచి సలహాలు స్వీకరించాలని అధికారులు నిర్ణయించారు. నాగోల్‌లో ఇప్పుడున్న స్టేషన్ సమీపంలోనే న్యూ నాగోల్ ఎయిర్‌పోర్ట్ స్టేషన్ ఎడమవైపు(ఎల్బీనగర్ మార్గంలో) రానుంది. ఈ రెండింటినీ కలిపేలా విశాలమైన స్కైవాక్ నిర్మించనున్నారు. నాగోల్‌లో మూసీ వంతెన వద్ద మంచినీటి పైపులైన్లు, హెచ్‌టీ విద్యుత్తు లైన్లు ఉన్నందున మెట్రో ఎలైన్‌మెంట్‌ను 10మీటర్లు ఎడమ వైపు మార్చాలని నిర్ణయించారు. బైరామల్‌గూడ/సాగర్ రోడ్ జంక్షన్‌లో ఫ్లైఓవర్ల కారణంగా మెట్రో లైన్ ఎలైన్‌మెంట్‌ను కుడివైపు మార్చాల్సిరావచ్చని అధికారులు నిర్ణయించారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీమ్, హైదరాబాద్మెట్రోపై ప్రభావం చూపుతోంది. గతంలో మహిళలు, విద్యార్థినులు ఎక్కువగా మెట్రోలో ప్రయాణించేవారు. కాగా, మహాలక్ష్మి స్కీమ్ అమలుతో వీరంతా ఆర్టీసీ బస్సులను ఆశ్రయించటంతో, మెట్రోలో ప్రయాణించే మహిళల సంఖ్య తగ్గింది. నిరుడు 5.1 లక్షలుగా ఉన్న మెట్రో ప్రయాణికుల సంఖ్య ప్రస్తుతం 4.5 లక్షలకు తగ్గిందని మెట్రో అధికారులు చెబుతున్నారు. అటు జీహెచ్‌ఎంసీ పరిధిలో తిరిగే ఆర్టీసీలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికుల సంఖ్య 12 లక్షలకు చేరింది. మెట్రో వచ్చిన కొత్తలో రోజుకు రెండు లక్షలమంది ప్రయాణించగా, 2023 నాటికి ప్రయాణికుల సంఖ్య 5.1 లక్షలకు చేరింది. 2023 నవంబరులో ఒకేరోజు 5.47 లక్షల మంది మెట్రోలో ప్రయాణించారు.

## హైదరాబాద్ యూటీ పుకార్లను ఖండించిన ఎంపి ధర్మపురి

బీజేపీ అధికారంలోకి వస్తే హైద్రాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్య లను ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు.ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేటీఆర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు.భవిష్యత్తులో మోడీ హయాంలో హైద్రాబాద్ మరింత వెలిగిపోతుందని చెప్పారు.కేటీఆర్ వ్యాఖ్యలకు అర్థం విలువ రెండూ లేవని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ లో జరిగిన యువ మహిళా సమ్మేళనంలో అరవింద్ పాల్గొన్నారు.మీ తొలి ఓటు ఎవరికి అంటూ ఇంజనీరింగ్ విద్యార్థినులకు ప్రశ్నలు వేస్తూ ఉత్తేజ పరిచారు.దేశంలో కాంగ్రెస్ కు 30సీట్లు దాటవని చెప్పారు.మొదటి ఓటు హిందూ యువత సెంటిమెంట్ అని ఆ ఓటు రామరాజ్యం స్థాపించిన మోడీ కే అన్నారు.

# మాధవీలతకు వ్యూస్...
# ఓట్లగా మారతాయా...

హైదరాబాద్, ఏప్రిల్ 30,తెలంగాణలో అన్ని లోక్‌సభ నియోజకవర్గాల కంటే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది మాత్రం హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గమే. ఎందుకంటే ఇందుకు ప్రత్యేక కారణాలున్నాయి. ఒకరు ముస్లింపార్టీకి చెందిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేస్తుండగా, ఆయనపై రూపంలోనూ, భాష?యంలోనూ హిందుత్వాన్ని కనపరుస్తున్న కొంపెల్ల మాధవీలత బీజేపీ నుంచి బరిలోకి దిగుతుంది. కొంపెల్ల మాధవీలత ఎంపికే అనూహ్యంగా జరిగింది. ఎందుకంటే ఆమె బీజేపీలో ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలలో కూడా ఆమె ఎక్కడా కనపడలేదు. అసలు పార్టీ సభ్యత్వం ఉందో కూడా తెలీని పరిస్థితుల్లో కొంపెల్ల మాధవీలతను బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. కొంపెల్ల మాధవీలత ఎంపిక ఆషామాషీగా జరగలేదు. ఆమె హైదరాబాద్ లో పేరెన్నికగన్న విరంచి ఆసుపత్రి అధినేత సతీమణి. డబ్బుకు కొదవలేదు. మంచి మాటకారి. మొన్నటి వరకూ కొంపెల్ల మాధవీలత అంటే ఎవరికీ తెలియదు. కానీ కొన్ని నెలల నుంచి సోషల్ మీడియాలో ఆమె వీడియోలు వైరల్ అవుతున్నాయి. హిందుత్వ గురించి ఆమె చెప్పే విధానం అందరినీ ఆకట్టుకుంటుంది. పక్కా హిందుత్వ వాదిగా ఆమె స్క్రీన్ పై కనపడుతుండటం కూడా కొంత కలసి వచ్చిందనే అంటున్నారు. అందుకే మరో విషయాన్ని ఆలోచించకుండా బీజేపీ కేంద్ర నాయకత్వం కొంపెల్ల మాధవీలత ను హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్న కామెంట్స్ కూడా పార్టీలోనే వినపడుతున్నాయి. నిజానికి అసదుద్దీన్ ఒవైసీని పాతబస్తీలో ఎదుర్కొనడం అంత ఆషామాషీ కాదు. 1984 నుంచి 2004 మధ్య ఎంఐఎం అధినేత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఆరు సార్లు ఎంపీగా అక్కడ గెలిచారు. ఆ తర్వాత 2004 నుంచి నాలుగు ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ ఇక్కడ జెండా పాతేశారు. పాతబస్తీలో గెలుపు అంటే అంత సులువు కాదు. ఇప్పటికే పాతబస్తీలో అనేక దొంగ ఓట్లను తొలగించడంలో కొంత వరకూ సక్సెస్ అయ్యారని బీజేపీ వర్గాలు ఒకింత సంతోషంగా ఉన్నాయి. దొంగ ఓట్ల తోనే ఎప్పుడూ గెలుస్తారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కానీ అసద్ భాయ్ ను ఓడించడం అంటే మాటలు కాదు. కానీ కొంపెల్ల మాధవీలత కు తొలి జాబితాలోనే సీటు దక్కడం చర్చనీయాంశంగా మారింది. మాధవీలత పుట్టింది పాతబస్తీలోనైనా ఆమె గెలవగల సత్తా ఉందా? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.వేషధారణ చూసి ఆమెను తక్కువగా కూడా అంచనా వేయలేం. ఆమె నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. కోటిలోని ఉమెన్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్ లో పీజీ చేశారు. భరత నాట్య కళాకారిణిగా కూడా గుర్తింపు ఉంది. పాత బస్తీలో అనేక సేవా కార్యక్రమాలను గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూ వెళుతున్నారు. అదే ఆమెకు కలసి వచ్చిందంటున్నారు. సోషల్ మీడియాలో వ్యూస్ వచ్చాయని ఓట్లు పడతాయా? అంటే ఆ ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకదు. కానీ కొంపెల్ల మాధవీలత మాత్రం తాను పోటీలో ఉన్నానని మాత్రం బాహ్య ప్రపంచానికి చెబుతున్నారు. అసద్ ను నిజంగా ఓడించగలిగితే మాధవీ లత రికార్డుకు ఎక్కుతారు. అంతేకాదు దేశంలోనే జెయింట్ కిల్లర్ గా నిలుస్తారనడంలో సందేహం లేదు. కానీ అది సాధ్యం కావడానికి మాత్రం అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. మరి కొంపెల్ల మాధవీలత ఏ మేరకు ఓట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

## 17 సీట్లు టెన్త్, ఇంటర్ అభ్యర్థులు 23 మంది

హైదరాబాద్, ఏప్రిల్ 30 అంతా యువ భారతం అంటుంటారు. భారత జనాభాలో 65 శాతం కంటె ఎక్కువ మందే 35 ?ళ్ల లోపు వారే కావడం గమనార్హం. యావరేజ్ న చూసుకుంటే 29 శాతం యువకునే. అయితే భారత్ లో రాజకీయ నాయకులంతా ఎక్కువగా వయసు మళ్లినవారే కావడం విశేషం. యువకులు, ఉన్నత చదువులు చదువుకున్న వారు రాజకీయాలపై పెద్దగా ఆసక్తిత చూపకపోవడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. ఆ విషయాలు పక్కన బెడితే తెలంగాణ రాష్ట్రం నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు 51 మంది. నామినేషన్ పత్రంలో అందజేసిన సమాచారం ప్రకారం వారిలో 17 మంది ఇంటర్ లోపు చదివిన వారే కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 51 మంది అభ్యర్థులలో . ఐదుగురు వైద్యులు కాగా.. మజ్లిస్ అభ్యర్థితో కలిపి ఐదుగురు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. ఒక మాజీ ఐఏఎస్ అధికారి, ఒక మాజీ ఐపీఎస్ అధికారి ఎన్నికల బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అభ్యర్థుల అఫిడవిట్ల మేరకు వారి విద్యార్హతలివీ..

ఆరుగురు పది, ఆలోపు చదివిన వారే. ప్రధాన పార్టీల తరపున బరిలో ఉన్నవారిలో పదో తరగతి అంతకంటే తక్కువ చదివినవారు ఆరుగురు కాగా.. ఇంటర్ చదివిన వారు 11 మంది ఉన్నారు. ఇక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి మెదక్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ నుంచి బీఆర్ఎస్ తరఫున బరిలో ఉన్నారు. మరో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హార్వర్డ్ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేశారు. హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ లండన్‌లో లా పూర్తిచేశాచేవెళ్ల భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అమెరికాలో ఎంఎస్ చదివారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అమెరికాలో గ్రాడ్యుయేషన్ చేశారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైప్రస్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివారు. ఇక మల్లు రవి (కాంగ్రెస్), కడియం కావ్య (కాంగ్రెస్), బూర నర్సయ్యగౌడ్ (భాజపా), సుధీర్‌కుమార్ (భారాస)లు ఎంబీబీఎస్, ఆపై చదువులతో వైద్యులుగా సేవలందించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వెటర్నరీ సైన్స్‌లో మాస్టర్స్ (ఎంవీఎస్సీ) చేశారు.మహబూబాబాద్ భాజపా అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ పీహెచ్‌డీ చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి సహా 11 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు (పది మంది ఎంఏ, ఒకరు ఎంబీఏ). ఒకరు బీటెక్ చేయగా.. మరో 10 మంది వివిధ డిగ్రీలు చదివారు. బీబీ పాటిల్ (భాజపా), సురేశ్‌షెట్కార్ (కాంగ్రెస్)లు మహారాష్ట్రలో ఏజీ బీఎస్సీ చేశారు. ఇద్దరూ జహీరాబాద్‌లో తలపడుతున్నారు. టి.జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), బి.వినోద్‌కుమార్ (భారాస), రఘునందన్‌రావు (భాజపా)లు న్యాయవిద్య (ఎల్‌ఎల్‌బీ) అభ్యసించారు.ఇద్దరు డిప్లొమా పూర్తిచేశారు.

## ఆ ఐదు నియోజకవర్గాల్లో బస్సు ఎందుకు మిస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 30 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోయిన పరువును లోక్ సభ ఎన్నికల్లో నిలుపుకోవాలని జనానికి చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించి తన నాయకత్వంలో ఇంకా పస తగ్గలేదని నిరూపించుకోదలచుకున్నారు. అన్ని రకాలుగా ఈ ఎన్నికలు ఆయనకు ఒక ఛాలెంజ్ అని చెప్పాలి. ఈ గెలుపుతో తానేంటో చూపించాలని భావిస్తున్నారు. తనపైనా, నాయకత్వంపైనా, పార్టీపైనా వచ్చే విమర్శలకు చెక్ పెట్టాలన్న ప్రయత్నంలో ఉన్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒక వైపే. నిజానికి సర్వే రిపోర్టుల ఆధారంగా కీసీఆర్ పార్టీ రెండు స్థానాల లోపే పరిమితం అని తెలుస్తోంది. ఇక బస్సు యాత్ర షెడ్యూల్‌లో కేసీఆర్ కొన్ని నియోజకవర్గాలను టచ్ చేయడం లేదు. దీంతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.మొదటి నుంచి అనుమానిస్తున్నట్లుగా కేసీఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత తన మైండ్ సెట్ మార్చుకోనున్నారని టాక్ వినిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ఘట్టం పూర్తి కాగానే లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ లభించే సూచన కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు. అంతేకాదు, ఆ తర్వాత బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేసే ప్రక్రియ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ అండ్ కో చేసిన స్కాములన్నీ కాంగ్రెస్ వెలికి తీయడంతో కేసుల భయం పట్టుకుంది. అందుకే, బీజేపీతో చేతులు కలిపితేనే బెటర్ అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కేసీఆర్ బీజేపీ బరిలో ఉన్న కొన్ని నియోజకవర్గాలలో నామమాత్రపు అభ్యర్థులను బరిలోకి దింపడమేగాక, తన బస్సు యాత్ర షెడ్యూల్‌లో ఆ నియోజకవర్గాల జోలికి వెళ్లడం లేదని అంటున్నారు.తెలంగాణకు కేంద్ర బిందువైన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి మహ్మద్ వలీవుల్లా సమీర్, బీఆర్ఎస్ తరఫున గడ్డం శ్రీనివాస్ యాదవ్ బరిలో ఉన్నారు. మాధవీలత తొలిసారి ఎలాంటి రాజకీయ అనుభవం లేకున్నా సీటును సంపాదించుకున్నారు. కేంద్రంలో పెద్దల అండతో ఓటమి ఎరుగని అసదుద్దీన్‌ను ఢీ కొంటున్నారు. అయితే, ఆమెతో లోపాయికారీగా సహాయసహకారాలను అందించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక రాజకీయం నడిపిస్తోందని అంతా అనుకుంటున్నారు. అందుకే, ఈ నియోజకవర్గం కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ లో లేదంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్లో రాజకీయంగా సికింద్రాబాద్ లోక్సభ స్థానం చాలా కీలకమైంది. అక్కడ గెలుపు జెండా ఎగురవేయడం కోసం అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తాయి. ప్రధాన పార్టీలు అభ్యర్థులను ముందే ప్రకటించి, ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీజేపీ తరఫున కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి పద్మారావు గౌడ్ బరిలో నిలిచారు. త్రిముఖ పోటీ నెలకొన్న సికింద్రాబాద్లో రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఈసారి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. దానంను ఎలాగైనా ఓడించాలనే కసితో ఉన్న కేసీఆర్ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డిని గెలిపించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే కేసీఆర్ బస్సు యాత్రలో ఈ నియోజకవర్గాన్ని టచ్ చేయడం లేదని వివరిస్తున్నారు. పైగా, మోదీకి కేసీఆర్‌కు మధ్యవర్తిత్వంగా కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారని అంటున్నారు.హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గం రాజకీయంగా చాలా స్పెషల్. ఒకసారి ఎంపీగా ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన నేత, ఐదేళ్లు తిరిగేసరికి మరో పార్టీలో జంప్ చేయడం ఆనవాయితీగా మారింది. గతంలోనూ, ఇప్పుడూ ఇదే సీన్ రిపీట్ అవ్వగా ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల తరఫున పోటీ చేస్తున్న వారు కూడా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి మారిన వారే. జంపింగ్ జపాంగ్ రాజకీయానికి కేరాఫ్‌గా మారిన నియోజకవర్గమే చేవెళ్ల. బీజేపీ తరఫున కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారని సమాచారం. అందుకే కేసీఆర్ బస్సు చేవెళ్లలోనూ లేకుండా చేశారని రాజకీయ పండితులు ఆరోపిస్తున్నారు.30 లక్షల పైచిలుకు ఓటర్లతో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంపై మూడు ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఈ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకెళ్తుండగా, బీఆర్ఎస్ వెనుకబడింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి ఈ సీటును ఎలాగైనా కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గట్టి పట్టున్న మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి భార్య, వికారాబాద్ జడ్పీ ఛైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. ఇక కారు పార్టీ, మల్కాజిగిరి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని బరిలోకి దింపింది. బీజేపీ ప్రధాన నేత ఈటల రాజేందర్‌ను మల్కాజిగిరి బరిలోకి దింపింది అధిష్టానం. ఇప్పటివరకు ఇక్కడ కాషాయ జెండా ఎగరకపోవడంతో ఈసారి కచ్చితంగా గెలిచి తీరాలనే కసితో పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. ఇక్కడ కూడా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని.. కేసీఆర్ బస్సు ఇక్కడ ఆపంది అందుకేనని అంతా అనుకుంటున్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ సీటు ఈసారి అన్ని పార్టీలకు సవాల్‌గా మారింది. ఆదివాసీ, లంబాడాల వైరం ఎక్కడ తమ కొంప ముంచుతుందోనని ఆందోళనలో ఉన్నాయి పార్టీలు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు పార్టీలు ఆదివాసీ అభ్యర్థులనే బరిలోకి దించాయి. తమ వర్గానికి ఏ పార్టీ సీటు ఇవ్వకపోవడంపై ఆగ్రహంగా ఉన్నారు లంబాడాలు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటర్లు ఒక అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇస్తే మరో దఫా మరొకరికి పట్టం కడుతున్నారు. ఎస్టీ రిజర్వ్డ్గా మారిన తర్వాత ఇప్పటివరకు ఏ పార్టీకి కూడా రెండోసారి గెలిచే అవకాశం దక్కలేదు. కాంగ్రెస్ నుంచి ఎంపీ క్యాండిడేట్‌గా ఆత్రం సుగుణ పోటీ చేస్తున్నారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాప ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావును కాకుండా బీఆర్ఎస్ నుంచి వచ్చిన గొడం నగేశ్‌కు కేటాయించడంతో ఆ పార్టీలో విభేదాలు మొదలయ్యాయి. కాంగ్రెస్ నుంచి ఆత్రం సుగుణ, బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు మొదటిసారి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి గోడెం నగేశ్ తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు. మొత్తంగా ఈ ఐదు నియోజకవర్గాల్లో కేసీఆర్ బస్సు యాత్ర లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయాయంటూ జరుగుతున్న పరిణామాలను బట్టి జనం తెగ మాట్లాడుకుంటున్నారు.

## రోడ్డు వేయలేదని లోక్‌సభ ఎన్నికల బహిష్కరణ- మంచిర్యాలలో ఓ గ్రామం తీర్మానం

అదిలాబాద్, ఏప్రిల్ 30 గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం లేదని రాజారాం గ్రామస్థులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ రోడ్డు సౌకర్యం కల్పించడం లేదని ప్రతిసారి ఎన్నికల సమయంలో నేతలు హామీలు ఇచ్చి ఆపై మర్చిపోతున్నారని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో ఓటు వేయకూడదని గ్రామంలో వారంతా నిర్ణయానికి వచ్చారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో ఉందీ రాజారాం గ్రామం. కొత్తపల్లి, రాజారాం రెండు గ్రామాలు కలిపి రాజారాం పంచాయితీ ఏర్పడింది. ఈ రాజారాం, కొత్తపల్లి గ్రామానికి గత కొన్నేళ్ళుగా రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం దొరకలేదు. రోడ్డు లేకపోవడంతో బడికి వెళ్ళే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సిన 108 అంబులెన్స్ కూ?డ వచ్చే వీళ్లేకుండా పోతోందని వాపోతున్నారు. ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఈ ప్రాంతం వైల్డ్ లైఫ్ పరిధిలో ఉన్నందున మౌలిక సదుపాయల కల్పనను ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెన్నూర్ నియోజకవర్గంలో ఉన్న ఈ పల్లెను ఇప్పటికే చాలా మంది ప్రజాప్రతినిధులు సందర్శించారు. రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు. అలాంటి వాళ్లు మంత్రి పదవులు కూడా అనుభవించారు కానీ సమస్యకు మాత్రం పరిష్కారం చూపలేకపోయారు. పారిపల్లి - వెంచపల్లి మీదుగా కొత్తపల్లి, రాజారాం గ్రామం 6 కిలోమీటర్ల దూరంలో ఉంది. రాజారాం గ్రామానికి రావాలంటే అక్కడ నుంచి గుంతలమయమైన మట్టి రోడ్డు ఉంది. వర్షాకాలంలో రోడ్డంతా పాడైపోతుంది. రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుంది. యేటా వర్షాకాలంలో ఆ రోడ్డుపైనే ప్రయాణాలు చేసి అవస్థలు పడుతున్నారు. బబ్బేర చెలక గ్రామ సమీపంలో ఉన్న వాగు ఉప్పొంగితే అంతే సంగతులు. ఈ వాగు ఉప్పొంగి విద్యార్థులు ఇరుక్కుపోయిన ఘటనలు కూడా గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. ఉపాధ్యాయులు కూడా వాగు దాటి వచ్చి పాఠాలు చెప్పే పరిస్థితి లేకపోయింది అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలను సైతం ఆసుపత్రికి తరలించాలన్న 108 వాహనం రాలేక ఇప్పటి వరకు ఒకరిద్దరూ మృత్యువాత పడ్డారు. రాజారం గ్రామంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మాత్రమే చదువుకునేందుకు పాఠశాల ఉంది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుకునే విద్యార్థులంతా బబ్బెరచెల్క గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న పాఠశాలలో చదువుకుంటారు. రాజారాం నుంచి బబ్బెర చెల్కా గ్రామం రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆ గ్రామానికి ఆనుకొని జగ్దల్‌పూర్- నిజామాబాద్ హైవే ఉంది. జగదల్పూర్ హైవే నుంచి బబ్బెరచెల్క మీదుగా రాజారం గ్రామం 2 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇక్కడ 2 కిలమీటర్ల దూరం రోడ్డు వేస్తే సరిపోతుంది. అటు పారిపేల్లి నుంచి కొత్తపల్లి మీదుగా రాజారాం గ్రామం 6 కిలోమీటర్ల దూరం ఉంది. అలా అయితే 6 కిలోమీటర్ల దూరం రోడ్డు వేయాల్సి వస్తోంది. కానీ వీటన్నిటికీ వైల్డ్ లైఫ్ పరిధిలో ఉన్నందున ఫారెస్ట్ క్లియరెన్స్ రాకపోవడంతో రోడ్డు పనులు నిలిచిపోతున్నాయి. తెలుగుదేశం హయాంలో బోడ జనార్ధన్ కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా వినోద్ పని చేశారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వివేక్, ఎమ్మెల్యేగా నల్లాల ఓదెలు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా నల్లాల ఓదెలు, బాల్క సుమన్ ఎంపిగా, ఆపై ఎమ్మెల్యే.. ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. పైన చెప్పిన వారందరికీ గ్రామ సమస్యలు విన్నవించిన పరిష్కరించలేకపోయారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. చెన్నూర్ ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ గెలుపొందారు. ఆయన సైతం రాజారం కొత్తపల్లి గ్రామాలను సందర్శించి ఎన్నికల సమయంలో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గెలుపొందాక తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారని, ఇప్పటికీ అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవని గ్రామస్తులు వాపోతున్నారు.

## కరీంనగర్ లో త్రిముఖ పోటీ

కరీంనగర్, ఏప్రిల్ 30 తెలంగాణ రాష్ట్రంలో అందరి దృష్టి కరీంనగర్ పార్లమెంటు స్థానంపై ఉంది. ఇక్కడ బలమైన అభ్యర్థులు బరిలొకి దిగడంతో పోరు మరింత అసక్తిరే రేపుతుంది. అధికార పార్టీ కాంగ్రెస్ అరు గ్యారంటీలపై నమ్మకం పెట్టుకుంటే, బిజెపి కేంద్ర ప్రభుత్వం పథకాలతో పాటు, హిందుత్వ వాదం, అయోధ్య రామాలయంను నమ్ముకుంది. బిఆర్ఎస్ గతంలో చేసిన అభివృద్ధి సెంటిమెంట్ అంశాలను నమ్ముకుంది. ఈ మూడు పార్టీలు ప్రచార స్పీడ్?తో దూకుడు పెంచాయి.కరీంనగర్?లో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇక్కడ అప్పటి పీపుల్స్ వార్స్ నుంచి తెలంగాణ ఉద్యమం దాక ఎన్నోఉద్యమాలు జరిగాయి. ప్రజా చైతన్యంతో ప్రభుత్వాలు దిగి వచ్చాయి. ప్రతి ఎన్నికలలో కూడా కరీంనగర్ ప్రజలు విభిన్నమైన తీర్పుని ఇస్తారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు ఏ పక్షాన నిలబడుతారో మరింత ఆసక్తిని రేపుతుంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మొత్తం 17 లక్షల 92 వేలకి పైగా ఓట్లు ఉన్నాయి. ఇక్కడ కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావు, బీజేపి నుంచి బండిసంజయ్ కుమార్, బిఅర్ఎస్ నుంచి వినోద్ కుమార్ బరిలొకి దిగుతున్నారు. గత ఎన్నికలలో బండిసంజయ్ వర్సెస్ వినోద్ కుమార్ మధ్యనే పోటి ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి కొత్త అభ్యర్థి బరిలొకి దిగుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల పేర్లు చాల రోజుల క్రితమే ప్రకటించారు. కాంగ్రెస్ మాత్రం పేరు ప్రకటనలలో ఆలస్యం చేసింది. ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసారు. ఇక అభ్యర్థులు అంతా ప్రచారంపై దృష్టి పెట్టారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అధికంగా రైతుల ఓట్లే ఉన్నాయి. ప్రతిపక్షాలు రైతుల సమస్యలపైన ఫోకస్ చేస్తున్నాయి. ఇప్పటికే బిజెపి అభ్యర్థి సంజయ్ కొనుగోలు కేంద్రాలకి వెళ్ళి వరి ధాన్యానికి ఐదు వందల రూపాయల బోనస్ గురించి మాట్లాడుతున్నారు. వినోద్ కుమార్ కూడ ఇదే అంశంపై దృష్టి పెట్టారు. కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలకి కౌంటర్ ఇస్తున్నారు. రైతుసమస్యల పరిష్కారంలో తమకే చిత్తశుద్ధి ఉందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో రైతులతో పాటు చేనేత కార్మికులు గల్ఫ్ కార్మికులు గెలుపు ఓటములపై ప్రభావం చూపనున్నారు. ఇప్పటికే నేత కార్మికుల సమస్యలపైనా మూడు పార్టీలు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

## ఇక ఇంటర్ లోనూ... ఆన్ లైన్ అడ్మిషన్లు..?

హైదరాబాద్, ఏప్రిల్ 30, డిగ్రీ తరహాలో ఇం టర్‌లోనూ ఆన్‌లైన్ ప్రవేశాలు చేపట్టేలా ఇంటర్ బో ర్డు కసరత్తు చేస్తోంది. దోస్త్ ద్వారా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లుగానే జూనియర్ కళాశాలల్లో కూడా ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు చేపడతామని అధికారులు కొన్నేళ్లుగా చెబుతున్నా, వివిధ కారణాలతో వాయిదా పడుతూనే వస్తోంది. ప్ర స్తు తం రాష్ట్ర ఇంటర్ బోర్డ్ సర్వీసులు ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అందించే సే వలతో పాటు ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గు ర్తింపు ప్రక్రియ కూడా ఆన్‌లైన్ విధానంలోనే చేపడుతున్నారు. కానీ ప్రధానమైన ప్రవేశాలు సైతం ఆన్‌లైన్‌లో చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఇటీవల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. డిగ్రీ తరహాలో ఇంటర్‌లో కూడా ఆన్‌లైన్ ప్ర వేశాలు చేపడితే కళాశాలలఫీజులు వెబ్‌సైట్‌లో పొం దుపరచాల్సి ఉంటుంది. దాంతో ఆయా కళాశాలల ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో న్యా యపరమైన అంశాలను, ఇతర అంశాలను పూర్తిగా పరిశీలించి జూనియర్ కాలేజీల్లోనూ ఆన్‌లైన్ ప్రవేశాలు చేపట్టే విధంగా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.జూనియర్ కళాశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ఇంటర్ కోర్సుల ఫీజుల నియంత్రణకు ఇప్పటివరకు ఎలాంటి విధానం లేకపోవడంతో యాజమాన్యాలే ఫీజులు ఖారారు చేసుకుంటున్నాయి. అధిక ఫీజులు వసూలు చేసే కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం ఇప్పటివరకు లేవు. దేశంలోనే చాలా రాష్ట్రాల కంటే తెలంగాణ, ఎపి రాష్ట్రాలలోని కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉన్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు ఉండాలి. కానీ ప్రైవేట్ కళాశాలల ఫీజుల్లో ఆదాయానికి, వ్యయానికి ఏమాత్రం పొంతన ఉండటం లేదు. ఆదాయంలో సగం కూడా వ్యయం ఉండటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఐఐటి, జెఇఇ, నీట్, ఎంసెట్ కోచింగ్ వంటి వివిధ రకాల పేర్లతో ఒక్కో విద్యార్థి నుంచి సుమారు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు కూడా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫీజుల వసూలు ప్రక్రియ కూడా ఆన్‌లైన్ ద్వారా చేపట్టే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. దాంతో ఆయా కళాశాలల ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## సీఎస్ ను వదలని సైబర్ కేటుగాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 30, సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తమకు పనికొచ్చే ఏ ఒక్క మార్గాన్ని వదలట్లేదు. టెక్నాలజీని ఉపయోగించి జనాలను నిలువు దోపడీ చేసేస్తున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం అనే తేడా లేకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేస్తూ అమాయకుల జీవితాలు నెట్టింట అమ్మకానికి పెట్టేస్తున్నారు. అయితే.. ఈ ఇబ్బందులు సామాన్యులకే కాదు సెలబ్రెటీలు, రాజకీయ నేతలుతో పాటు పోలీసు ఉన్నతాధికారులకు కూడా తప్పడం లేదు. గతంలో కొంతమంది సైబర్ నేరగాళ్లు ఐఏఎస్, ఐపీఎస్‌ల ఫోటోలు, పేర్లు వాడుకొని.. బెదిరించి డబ్బు దోచుకున్న ఘటనలు జరిగాయి. తాజాగా అలాంటి ఘటనే.. తెలంగాణ సీఎస్ శాంతికుమారికి ఎదురైంది.తెలంగాణ సీఎస్ శాంతికుమారి తన పేరు, ఫొటోతో.. పలువురికి ఫేక్ కాల్స్ చేస్తున్నారు సైబర్ మోసగాళ్లు. ఈ విషయాన్ని తెలుసుకున్న శాంతికుమారి.. వెంటనే సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. +977-984-4013103 ఫోన్ నెంబర్‌తో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు.. ఇటీవల కొందరికి కాల్స్ చేస్తున్నారని తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు శాంతి కుమారి ఫిర్యాదు చేశారు. తన పేరుతో ఫేక్ కాల్స్ చేస్తున్నవారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఎస్ శాంతికుమారి కోరారు. కేసు నమోదు చేసుకున్న టీఎస్‌సీఎస్‌బీ ఫేక్ కాల్స్ చేసినవారిని కనిపెట్టే పనిలో పడ్డారు.గతంలో కూడా అంజనీ కుమార్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారుల ఫొటోలు, పేర్లతో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి డబ్బులు డిమాండ్ చేశారు. ఫేక్ కాల్స్ చేసి.. కొందరిని బెదిరింపులకు పాల్పడ్డ ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. కాగా.. ఇప్పుడు ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఒక సీఎస్‌ను కూడా కేటుగాళ్లు వదలకపోవటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వాటిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని.. ఉన్నతాధికారుల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఇలాంటి ఫేక్ కాల్స్ కానీ, సైబర్ నేరగా?ళ్ల కదలికలు కానీ గుర్తించినప్పుడు అప్రమత్తంగా ఉండి.. ఎలాంటి వివరాలు ఇవ్వకుండా.. వెంటనే తమను సంప్రదించాలని... పోలీసులు సూచిస్తున్నారు.

## రఘురామ్ రెడ్డిని భారీ మేజారిటీతో గెలిపించాలి

ఖమ్మం నగరంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రులు సమావేశం నిర్వహించారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి గా ఖమ్మం నుండి రఘు రామిరెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలనీ కోరుతున్నాం. లోక్ సభ ఎన్నికలు ప్రచార సమన్వయ కమిటీ ప్రకటిస్తాం. జిల్లా స్థాయి, నియోజక వర్గ స్థాయి కమిటీలు సమన్వయ ఉంటుంది. ఈ దేశాన్ని , ప్రజా స్వామ్యన్ని ఆస్తులను కా పడానికి.. రాహూల్ గాంధీ ప్రయత్నిస్తున్నారు. దేశంలో సంపద, వనరులు ప్రజలకు పంచాలని అనుకుంటున్నారు. క్రోని క్యాప్టలిస్ట్ విధానాలు అవలభిస్తూ పాలన చేస్తున్నది. సహజ వనరులను, వనరులు గడిచిన కొద్దిరోజుగా ...దేశాన్ని బిజెపి దోచుకుంది. ఈ రాష్ట్రాన్ని లూటీ చేసినా బి ఆర్ ఎస్ పాలన ను భిన్నంగా స్వేచ్ఛగా ప్రశాంతంగా నడుపుతున్నం. రాష్ట్రం లో శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర రెడ్డి ఇంట్లో కూర్చొని కరెంట్ పోయింది అని అబ్దద్దాలు ప్రచారం చేస్తున్నారు. ఏ మొహం పెట్టుకొని రాష్ట్రంలో తిరుగుతున్నారు అనీ ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ యెట్టి పరిస్థితులోను ఖాళీ చెపించాం విద్యార్థులు ఏ టెన్షన్ పడకుండా ప్రశాంతంగా జాబ్స్ కి ప్రిపేర్ అవ్వండి. దేశంలో నెంబర్ వన్ అవినీతి పార్టీలు బిజెపి, బి ఆర్ ఎస్ అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెసు ను అధికారం లోకి వచ్చే లా విధంగా సహకరించాలి. ఈ నెల 4 న 10 గంటలకు సిఎం సభ కొత్త గూడెంలోజరుగుతుందని అన్నారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 10 ఏళ్ల మతతత్వం తో పాలన చేస్తున్న.. బిజెపి నీ గద్దె దించాలి. నీ సిగ్గుగా ఖమ్మం పర్యటన కి వస్తున్నారు. రాష్ట్రం లో బి ఆర్ ఎస్ కు జీరో సీట్లు, బిజెపి సీట్లు వస్తాయి. ఖమ్మం పర్యటన కు వస్తున్న మాజీ సీఎం కేసీఆర్ జిల్లాకు ఏ చేశారో చెప్పి రావాలని సవాలు చేశారని అన్నారు.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఖమ్మం మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో సైదులు అనే ఆటో డ్రైవర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసాడు. బిఆర్ఎస్ పార్టీ ఆటో యూనియన్ నాయకుడు పాల్వంచ కృష్ణ ఈ రోజు కాంగ్రెస్ లో చేరుతుండగా కృష్ణ బిఆర్ఎస్ లో ఉన్న సమయంలో కాంగ్రెస్ ఆటో యూనియన్ సభ్యులను అనేక రకాల కేసులు పెట్టి వేధించాడని అతను కాంగ్రెస్ లో చేరితే ఆటో డ్రైవర్లు అనేక మంది మళ్ళీ ఆత్మహత్య చేసుకుంటారంటున్న సైదులు అనే ఆటో డ్రైవర్ ఆందోళన వ్యక్తం చేసాడు. దీంతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటిచుకునే ప్రయత్నం చేసారు. అక్కడ ఉన్న కొంతమంది నాయకులు అతడిని శాంతింపచేసారు. గత ప్రభుత్వ పెద్దల అండతో ఆటో యూనియన్ నాయకుడు తమను వేధింపులకు చేసి కేసులు పెట్టించినట్లు చెప్పారు. ఈ ఘటనతో కాంగ్రెస్ లో చేరకుండా బిఆర్ఎస్ ఆటో యూనియన్ నాయకుడు పాల్వంచ కృష్ణ వెనుతిరిగి వెళ్లిపోయాడు

## నన్నుఅవనిగడ్డ ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజన్న పాలన అందిస్తా...

అందే శ్రీరామమూర్తి

అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ మూర్తి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో తీసుకుని వెల్లతానని వెల్లడించారు.. ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు అవనిగడ్డకు చేసింది ఏమీ లేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సాగునీరు, త్రాగునీరు అందరికీ అందేలా చేస్తానని చెప్పారు..రాజన్న పాలన మళ్ళీ ప్రజలు చూడాలి అంటే అది ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని చెప్పారు..త్వరలో అవనిగడ్డలో వై.ఎస్.షర్మిల రెడ్డి గారి భారీ బహిరంగ సభ ఉంటుందని దానికి నియోజకవర్గ స్థాయిలో వేలాదిగా ప్రజలు హాజరవుతారని చెప్పారు. అవనిగడ్డ లో 20 ప్రచార రధాలతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందంజలో ఉందన్నారు

## కడప డివిజన్ లో మే నెలలో సెక్షన్ 30 యాక్టు అమలు

కడప ఏప్రిల్ 30 మే నెల ఒకటో తేదీ నుంచి 31 వ తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీ.ఎస్పీ ఏం.డి. షరీఫ్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలనీటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. అలా కాని పక్షములో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు.

# సినిమా



## ఐటం పాటకు నో చెప్పిన శ్రీలీల



కోలీవుడ్ టాప్ స్టార్స్‌లో ఒకరైన విజయ్ సినిమాలో అవకాశం అంటే ఏ హీరోయిన్ మాత్రం నో అంటుంది. కానీ టాలీవుడ్ యువ హీరోయిన్ శ్రీలీల మాత్రం నో చెప్పేసింది. అందుకు కారణం లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గోట్'. విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తుండడంతో తన కెరీర్‌లో ఇదే చివరి చిత్రం అనే ప్రచారం జరుగుతోంది.దీంతో అంచనాలు ఓ స్థాయిలో ఉన్నాయి. ఇందులో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారట. అయితే ఈ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించిందట. అజిత్ సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో ఆమె కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. అదే టైమ్‌లో ఈ ఆఫర్ వచ్చింది. ఐటం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వడం కంటే హీరోయిన్‌గా కోలీవుడ్‌కు పరిచయం అవడం ఆమె కెరీర్ కు ప్లస్ అవుతుంది. అదీకాక గతంలో పలు ఇంటర్వ్యూస్ లో స్పెషల్ సాంగ్స్ చేయనని చెప్పిందామె. మరి అలాంటి పాటలు చేసే ఆసక్తి లేకనో, లేదా కెరీర్‌లో బెటర్‌మెంట్ కోసమో అనేది శ్రీలీలకే తెలియాలి. అయితే ధమాకా, గుంటూరు కారం లాంటి చిత్రాల్లో ఆమె డ్యాన్సులు చూసి స్పెషల్ సాంగ్‌లో ఆమెను ఊహించుకున్న తమిళ అభిమానులకు మాత్రం ప్రస్తుతానికి నిరాశ తప్పలేదు!

## మా అమ్మనాన్న వల్లే.. చాలా చాన్స్‌లు పోయాయ్



నేటి రోజుల్లో సోషల్ మీడియా సెలబ్రిటీలకు సామాన్యులకు మధ్య దూరాన్ని పూర్తిగా తగ్గించేసింది. ఒకప్పుడు సినీ సెలబ్రిటీలను చూడాలి అంటే ఎక్కడో షూటింగ్ జరుగుతున్న దగ్గరికి వెళ్లి దూరం నుంచి చూసి ఆనంద పడిపోయేవారు ప్రేక్షకులు.కానీ ఇప్పుడు మాత్రం ఏకంగా తమ అభిమాన నటీనటులతో సోషల్ మీడియా ద్వారా నేరుగా మాట్లాడటం చేస్తూ ఉన్నారు. అంతేకాదు తాము అడగాల్సిన ప్రశ్నలన్నింటినీ కూడా అడిగేస్తున్నారు అని చెప్పాలి. ఎప్పుడు సోషల్ మీడియాలో అభిమానులతో దగ్గరగానే ఉండడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే తమ ఫోటోలను ఎప్పుడూ ఆన్లైన్లో పోస్ట్ చేయడమే కాదు ఇక తమ పర్సనల్ లైఫ్ కి సంబంధించిన విషయాలను కూడా అభిమానులతో షేర్ చేసుకోవాలని చూస్తున్నారు. అయితే కొన్ని కొన్ని సార్లు సినీ సెలబ్రిటీలు చెప్పే విషయాలు ఇంటర్నెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తూ వైరల్ గా మారిపోతూ ఉంటాయి. అయితే ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న మృణాల్ ఠాగూర్ కూడా తన కెరియర్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. సాధారణంగా అయితే ఇండస్ట్రీలోకి రావడానికి తమ అమ్మానాన్న కారణమని వాళ్ళ సపోర్ట్ కారణంగానే తాను ఈ స్థాయిలో ఉండగలిగాను అంటూ హీరోయిన్లు చెప్పడం చూస్తూ ఉంటాం. కానీ మృణాల్ ఠాగూర్ మాత్రం మా పేరెంట్స్ కారణంగానే ఎన్నో చాన్సులు పోయాయి అంటూ షాకింగ్ విషయం చెప్పింది. ముద్దు సీన్స్ ఉన్న సినిమాలో తాను నటించేందుకు తల్లిదండ్రులు అంగీకరించేవారు కాదు అంటూ మృణాల్ ఠాగూర్ తెలిపింది. ఆ కారణంగా తాను చాలా అవకాశాలను కోల్పోయాను అంటూ వెల్లడించింది. నటిగా అక్కడ సన్నివేశం కథ తాలూకు అవసరాన్ని చూడాల్సి ఉంటుంది. ముద్దు సన్నివేశం ఉందని సినిమాలు వదులుకుంటూ వెళ్తే ఇక సినిమాలు చేయడం కష్టం. ఇదే విషయాన్ని మా పేరెంట్స్ కి అర్థం అయ్యేలా చెప్పాల్సి వచ్చింది అంటూ మృనాల్ తెలిపింది.

## పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్అల్లరి నరేష్ నటించిన అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి మీడియాతో ముచ్చటించారు. "ఆ ఒక్కటీ అడక్కు' ఈ కథకు యాప్ట్ టైటిల్. ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడా నరేష్‌దే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ వుంటాయి?, కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? ఇలాంటి అంశాలని చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్‌కి అందరూ కనెక్ట్ అయ్యేలా వుంటుంది. ఇది అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. హీరోని పెళ్లి గురించి అందరూ అడుగుతున్నప్పుడు ఆయన సమాధానంగా చెప్పే మాట 'ఆ ఒక్కటీ అడక్కు'. నిజానికి పెళ్లి గురించి అందరూ చాలా తేలిగ్గా అడిగేస్తారు కానీ.. తీసుకున్నవారు దాన్ని చాలా పెయిన్ ఫీల్ అవుతారు. ఆ కుటుంబంలో కూడా అదో బాధలా ఉంటుంది. ఇందులో ఆ ఎమోషన్‌ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశాం. ఇందులోని కామెడీ, ఎమోషన్ ఆడియన్స్‌ని హత్తుకునేలా ఉంటాయి. ఇందులో ప్రత్యేకంగా సందేశంలా ఉండదు. కానీ.. పెళ్లి ఎప్పుడు? అని అడగడం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనని రేకెత్తించేలా ఈ సినిమా ఉంటుంది. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో కూడా చూపించే సినిమా కూడా ఇది. నరేష్ ఫస్ట్ హాఫ్ విని 'ఈ కథ మనం చేసేద్దాం' అన్నారు. ఆయన క్యారెక్టరైజేషన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తాయి. ఫారియా పాత్ర ఇందులో చాలా కీలకంగా వుంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలుపు తిరుగుతుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ వుంది. ఇందులో తన పాత్రని చాలా అద్భుతంగా చేసింది' అని చెప్పారు.

## కల్కి టైటిల్ వెనక అసలు కథ ఏంటో తెలుసా..?



ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898ఏడీ' చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారతీయ పురాణేతిహాసం మహాభారతం, సైన్స్ అంశాల కలబోతగా ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తూ దర్శకుడు నాగ్‌అశ్విన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వీఎఫ్ఎక్స్ సదస్సులో పాల్గొన్న నాగ్‌అశ్విన్ 'కల్కి' సినిమా కథ తాలూకు పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చాడు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రాన్ని ఉదహరించిన ఓ జర్నలిస్ట్ 'హాలీవుడ్ 'డ్యూన్' సినిమాతో 'కల్కి'కి ఏమైనా సంబంధం ఉందా?' అని ప్రశ్నించగా, దీనిపై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ 'రెండు చిత్రాల పోస్టర్స్‌లో ఇసుక బ్యాక్‌గ్రౌండ్ కనిపిస్తుంది. అందుకే పోలిక తీసుకొస్తున్నారు. నిజానికి రెండూ పూర్తి భిన్నమైన కథలు' అని చెప్పారు. సినిమా టైటిల్ గురించి నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'మహాభారతం చివర్లో మొదలై రానున్న 2898 ఏడీలో ముగిసే కథ ఇది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. 6000 ఏళ్ల కాలవ్యవధి వరకు నడిచే కథ ఇది' అని వివరించారు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటున్నది.

## మనసుకు గాయమైతే అలా చేయకండి..



నమ్మినవాళ్లే మోసం చేస్తే ఏడుస్తూ ఉండకూడదని.. మనసుకు తగిలిన గాయాన్ని మనమే నయం చేసుకోవాలని అన్నారు డైరెక్టర్ పూరి జగన్నాథ్. కొన్నాళ్లుగా యూట్యూబ్ వేదికగా పూరి మ్యూజింగ్స్ పేరుతో అనేక అంశాలపై తనదైన ఆలోచనలను, అభిప్రాయాలను అభిమానులతో పంచుకుంటున్న సంగతి తెలిసిందే.పూరి మ్యూజింగ్స్ యూట్యూబ్ ఛానల్లో ఎప్పుడో ఏదోక అంశంపై మాట్లాడుతుంటారు పూరి. తాజాగా ప్రేమలో విఫలమైతే కోలుకోవడం.. నమ్మినవాళ్లే మోసం చేస్తే వీలైనంత త్వరగా కోలుకోవాలంటూ చెప్పుకొచ్చారు. "కొన్నిసార్లు శరీరానికి అనేక దెబ్బలు తగులుతాయి. ఏం జరిగినా వెంటనే మన బాడీ వాటిని తగ్గించేందుకు ప్రయత్నిస్తుంది. కొన్ని దెబ్బలు తగ్గడానికి చాలా రోజులు పడుతుంది. మరికొన్ని నయం కావడానికి వారాలు పట్టొచ్చు. కొన్ని చచ్చిపోతే కొత్తవి పుట్టుకోస్తాయి. అలాగే కొన్నిసార్లు మన గుండెకు దెబ్బలు తగులుతాయి. కన్నతండ్రి చనిపోవచ్చు. కష్టపడిదంతా గంగలో కలిసిపోవచ్చు. నమ్మినవాళ్లు మోసం చేయొచ్చు. వీటిని మనమే నయం చేసుకోవాలి. ఆ శక్తి మన చేతుల్లోనే ఉంది. ఏం జరిగినా.. ఎంత అనర్థం జరిగినా త్వరగా మాములు మనిషిగా మారాలి. మానసికంగా ధృఢంగా ఉండాలి. రోజులతరబడి ఏడుస్తూ ఉండకూడదు. ఎంత ఏడ్చినా ఉపయోగం లేనప్పుడు జరిగిన నష్టం భర్తీ కానప్పుడు ఎందుకు ఏడవాలి. ? వీలైనంత త్వరగా అందులోనుంచి బయటకు వచ్చేయ.. మనల్ని ఎవరూ ఓదార్చకూడదు.. ఎవరో సానుభూతి కోసం ఎప్పుడూ ఎదురుచూడొద్దు. మనకు మనమే ధైర్యం చెప్పుకొవాలి. కష్టం వచ్చినప్పుడు బాగా ఏడవండి.. కానీ ఆ వెంటనే పనిలో బిజీగా మారండి. ప్రేమలో విఫలమైన కొందరు మద్యానికి బానిసలవుతారు. దయచేసి అలా చేయకండి. ఎంత నష్టం వచ్చినా ఆ తర్వాత ఏం చేయాలో ఆలోచించాలి. ఎంతో కష్టం వచ్చినా ఒత్తిడిగా భావించొద్దు.

## భిన్న కాన్సెప్ట్‌తో గుట్టు చప్పుడు



భిన్న కాన్సెప్ట్‌తో గుట్టు చప్పుడుడాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బ్రహ్మాజీ కుమారుడు సంజయ్ రావ్, ఆయేషాఖాన్ జంటగా మణీంద్రన్ దర్శకత్వంలో డా౹౹ లివింగ్‌స్టన్ నిర్మిస్తున్న రొమాంటిక్ మాస్, యాక్షన్, లవ్ ఎంటర్‌టైనర్ 'గుట్టు చప్పుడు'. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్ర టీజర్‌ను తాజాగా హీరో సాయి దుర్గా తేజ్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రసాద్‌ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి నటిస్తున్న 3వ సినిమా ఇది. మంచి నిర్మాత, టెక్నీషియన్స్‌ను కుదిరారు. భారీ బడ్జెట్‌తో తీశారు. దర్శకుడు కూడా తీసిన కంటెంట్‌ను మళ్లీ చెక్ చేసుకుంటూ జాగ్రత్తగా ఈ సినిమా చేశారు. ఈ టీజర్ చూసిన తర్వాత సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఏర్పడిరది' అని తెలిపారు. 'డైరెక్టర్ మణీంద్రన్ కథ చెప్పినప్పుడు ఎగ్జైట్‌గా ఫీలయ్యా. ఇదొక ప్రేమ, యాక్షన్, రొమాంటిక్‌తో పాటు మంచి మెసేజ్‌తో కూడిన సినిమా. హీరో సంజరు రెండు రకాల షేడ్స్‌ను అద్భుతంగా చేశారు. టీజర్‌లో మీరు చూసింది కొద్దిగానే. సినిమాలో ఇంకా మంచి స్టఫ్ ఉంది. క్లైమాక్స్ ఫైట్‌ను దాదాపు 75 లక్షల రూపాయలతో జహీరాబాద్ షుగర్ ఫ్యాక్టరీలో తీశాం' అని నిర్మాత లివింగ్‌స్టన్ చెప్పారు. సంగీత దర్శకుడు గౌర హరి మాట్లాడుతూ,' సంగీతానికి మంచి స్కోప్ ఉండేలా దర్శకుడు కథను రాసుకోవడం నాకు బాగా ప్లస్ అయ్యింది' అని అన్నారు.

### తగ్గేదేలేదు అంటున్న పూజా హెగ్డే..!

బుట్ట బొమ్మ పూజా హెగ్డే తెలుగులో ప్రస్తుతం ఆఫర్లు లేకపోయినా తన డిమాండ్ మాత్రం ఏమి తగ్గలేదని తెలుస్తుంది. గుంటూరు కారం నుంచి సడెన్ గా ఎగ్జిట్ అయిన అమ్మడు ఆ సినిమా తర్వాత ఒక్క మూవీ ఛాన్స్ అందుకోలేదు.అటు బాలీవుడ్ లో కూడా పూజా పరిస్థితి ఏమి బాగాలేదు. హిందీలో షాహిద్ కపూర్ తో దేవా తప్ప మరో సినిమా లేదు.తెలుగులో ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ నాగ చైతన్య సినిమా నుంచి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తుంది. అయితే ఈ అవకాశాన్ని వాడుకోవాలనే ఆలోచన పూజా హెగ్డేకి లేదన్నట్టు అర్ధమవుతుంది. సినిమాకు అమ్మడు 5 కోట్ల దాకా రెమ్యునరేషన్ అడగడంతో నిర్మాతలు షాక్ అయినట్టు తెలుస్తుంది.చైతు సినిమా ఒక లైలా కోసం తోనే పూజా హెగ్డే తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. మళ్లీ ఇన్నాళ్లకు ఇద్దరు కలిసి నటించే ఛాన్స్ వచ్చింది. కానీ పూజా ఆఫర్ కన్నా రెమ్యునరేషనే ఎక్కువ అనేలా చేస్తుంది. ఇదే కాదు ఎన్.టి.ఆర్ దేవర సినిమాలో అమ్మడు ఒక స్పెషల్ సాంగ్ చేస్తుందని టాక్. అందుకు కూడా 2 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందట పూజా. మరి క్రేజ్ ఉన్నప్పుడు అంత అడిగితే కాదనకుండా ఇచ్చే వారు తెలుగులో అసలేమాత్రం ఛాన్సులు లేని టైంలో కూడా పూజా ఈ రేంజ్ లో పారితోషికం డిమాండ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది.

# క్రీడలు

## బెంగళూరు నిలబడ్డది..



'ఎందుకు తీసుకున్నారతన్ని.. ఏమైనా ఆడుతున్నాడా.. కోట్లకు కోట్లు చెల్లించారు కదా.. ఏమైనా ఉపయోగం ఉందా..' విల్ జాక్స్ ను ఉద్దేశించి మాజీ క్రికెటర్లు చేసిన కామెంట్స్ ఇవి..కానీ, వాటన్నింటికీ ఒకే ఒక్క సెంచరీ తో జాక్స్ సమాధానం చెప్పాడు.పాయింట్లు పట్టికలో చివరి స్థానంలో ఉన్న బెంగళూరు జట్టుకు విజయాన్ని అందించాడు. అది కూడా ప్లే ఆఫ్ కు వెళ్లాలంటే ఏ స్థాయిలో విజయం సాధించాలో.. ఆ స్థాయి గెలుపును బెంగళూరుకు బహుమతిగా ఇచ్చాడు. దీంతో, కన్నడ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో గెలుపును అందుకుంది. బెంగళూరు ఆటగాడు విల్ జాక్స్ 41 బంతుల్లో 100లి రన్స్ కొట్టాడు. అతడికి విరాట్ కోహ్లీ అండగా నిలిచాడు. కోహ్లీ 44 బంతుల్లో 70లి పరుగులు చేశాడు. ఆరు ఓటముల తర్వాత బెంగళూరుకు ఇది రెండవ విజయం. సొంత మైదానం కావడంతో గుజరాత్ జట్టు చెలరేగి ఆడింది.. ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 200 రన్స్ చేసింది. సాయి సుదర్శన్ 49 బంతుల్లో 84లి, షారుక్ ఖాన్ 58 రన్స్ చేసి సత్తా చాటారు. బెంగళూరు బౌలర్లలో స్వప్నిల్, మాక్స్ వెల్, సిరాజ్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం 201 పరుగుల లక్ష్యంతో రంగంలోకి దిగిన బెంగళూరు 16 ఓవర్లలోనే విజయాన్ని అందుకొని.. ఔరా అనిపించింది. లక్ష్యం భారీగా ఉన్నప్పటికీ బెంగళూరు ఆడుతూ పాడుతూ ఛేదించింది. డూ ప్లేసిస్(24) భారీగా పరుగులు సాధించే క్రమంలో అవుట్ అయ్యాడు..జాక్స్, విరాట్ కోహ్లీ బెంగళూరు ఇన్నింగ్స్ చక్కదిద్దే భారాన్ని భుజానికెత్తుకున్నారు. ముఖ్యంగా గుజరాత్ స్పిన్ బౌలర్ల బౌలింగ్ లో కోహ్లీ సిక్స్ లు కొట్టి సత్తా చూపించాడు. ఫలితంగా బెంగళూరు పవర్ ప్లే లో 63 పరుగులు సాధించింది. జాక్స్ కుదురుకునేందుకు సమయం తీసుకున్నప్పటికీ.. ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఇదే క్రమంలో కోహ్లీ అర్ధ శతకం సాధించాడు. అప్పటికి విరామ సమయానికి బెంగళూరు విజయ సమీకరణం 42 బంతుల్లో 67 పరుగులకు చేరుకుంది. అప్పటికి జాక్స్ 37 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత తన బ్యాట్ తో పరాక్రమం చూపించాడు. సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టి గుజరాత్ బౌలర్లను వణికించాడు. 30 బాల్స్ లో హాఫ్ సెంచరీ చేసిన అతడు.. 41 బంతుల్లో సెంచరీ కొట్టాడు. బెంగళూరు గెలుపు కోసం ఒక పరుగు అవసరం కాగా, సిక్స్ కొట్టి మూడు అంకెల స్కోర్ సాధించాడు.

## ధోని భార్య సాక్షి పెట్టిన పోస్ట్ వైరల్ ..?




చెన్నై చెపక్ వేదికగా హైదరాబాద్ సన్ రైజర్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ లా మధ్య జరిగిన మ్యాచ్ లో చెన్నై టీమ్ 78 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. ఇక మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై టీం 212 పరుగులు చేయగా, హైదరాబాద్ టీమ్ మాత్రం 38 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఇక చెన్నై బౌలర్ అయిన తుషార్ దేశ్ పాండే 4 వికెట్లు తీసి హైదరాబాద్ టీమ్ ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. ఇక ఆయన దాటికి హైదరాబాద్ లోని స్టార్ ప్లేయర్లందరూ పెవిలియన్ బాట పట్టడంతో చెన్నై ఈజీగా ఈ మ్యాచ్ ను తన ఖాతాలో వేసుకోగలిగింది. ఇక ఈ మ్యాచ్ తో చెన్నై ఐదు మ్యాచ్ ల్లో గెలిచి నెంబర్ త్రీ పొజిషన్ లో కొనసాగుతుంది. ఇక ఇలాంటి సందర్భంలో మహేంద్ర సింగ్ ధోని భార్య అయిన సాక్షి తన ఇన్ స్టా లో పెట్టిన స్టోరీ ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. ఇక సాక్షి సోషల్ మీడియా లో ఎప్పుడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇక అందులో భాగంగానే తనకు సంబంధించిన విషయాలన్నింటిని సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇక ఇప్పుడు కూడా ఈ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో " ప్లీజ్ ఈరోజు మ్యాచ్ తొందరగా ముగించండి. బేబీ ఈజ్ ఆన్ ది వే కాబోయే అత్తగా నా రిక్వెస్ట్ " అంటూ సాక్షి ఇన్ స్టా లో ఒక స్టోరీని అయితే పెట్టింది. ఇక దీంతో సాక్షి అత్తవుతుంటే, ధోని మామ అవుతున్నాడు అంటూ చాలా మంది అభిమానులు సోషల్ మీడియా వేదికగా విపరీతమైన కామెంట్లు చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే సాక్షి మాటలకు గౌరవం ఇచ్చిన ధోని చాలా తొందరగా ఈ మ్యాచ్ ను ముగించే ప్రయత్నం కూడా చేశాడు అంటూ మరి కొంతమంది వాళ్ళ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

## గంభీర్ కీలక వ్యాఖ్యలు?



17 ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి అభిమానులు అందరిని నిరాశపరిచేందుకు సిద్ధమైంది. 17వ సీజన్లో అయినా టైటిల్ గెలుస్తుందని అభిమానులు నమ్మకం పెట్టుకోగా..ఎప్పటిలాగానే మరోసారి నిరాశపరచబోతుంది. ఎందుకంటే వరుసగా ఓటములతో సతమతమవుతుంది అని చెప్పాలి. ఇక ఇప్పటికే ఆర్సీబీ జట్టుకు ప్లే ఆఫ్ కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కోల్పోయింది అని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు. ఏదో అద్భుతం జరిగితే తప్ప ఆర్సిబిని ప్లే ఆఫ్ లో చూడలేం. అయితే జట్టులో ఎంతోమంది స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ చెత్త ప్రదర్శనలతో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటుంది. బ్యాటింగ్ విభాగం పరవాలేదు అనిపిస్తున్నప్పటికీ బౌలింగ్ విభాగం మాత్రం తీవ్రంగా నిరాశ పరుస్తూ వస్తుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఆ జట్టు ఆట తీరుపై విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం అత్యధిక ఓటములతో పాయింట్లు పట్టికలో చివరి స్థానంలో కొనసాగుతుంది బెంగుళూరు జట్టు అయితే ఆ జట్టు గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా అటు విరాట్ కోహ్లీ మాత్రం భారీగా పరుగులు చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఈ సీజన్లో టాప్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు ఇప్పటికే 500 పరుగులను పూర్తి చేసుకున్నాడు. అయితే ఇలా విరాట్ కోహ్లీ జట్టును గెలిపించేందుకు భారీగా పరుగులు చేస్తున్నప్పటికీ అతని స్ట్రైక్ రేట్ పై విమర్శలు వస్తూ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ విమర్శలపై కోల్కతా జట్టు మెంటర్గా వ్యవహరిస్తున్న గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఒక్కో ప్లేయర్ ఒక్కోల ఆడుతాడు. మాక్స్ వెల్ చేయగలిగింది కోహ్లీ చేయలేరు. కోహ్లీ చేసేది మ్యాక్స్ వెల్ చేయలేడు. ఏ టీంలోనైనా విభిన్నమైన ఆటగాళ్లు ఉండాలి. అందరూ ఎక్స్ క్లోజ్ బ్యాటర్లు ఉంటే స్కోర్ 300 చేయొచ్చు. లేదంటే 30 కే ఆల్ అవుట్ అవ్వచ్చు. జట్టు ఓడినప్పుడే విమర్శలు వస్తాయి. గెలిస్తే ఎవరు ఏం పట్టించుకోరు అంటూ గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించాడు.

## వరల్డ్ కప్ కి ఎంపిక చేయకపోతే.. నిజంగానే బాధపడతా



జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ కోసం ఇక భారత జట్టులోకి ఎవరు ఎంపిక కాబోతున్నారు.. ప్రస్తుతం ఇండియన్ క్రికెట్లో ఎక్కడ చూసిన కూడా ఇదే విషయం గురించి చర్చ జరుగుతుంది అన్న విషయం తెలిసిందే.అయితే గతకొంతకాలం నుంచి వరల్డ్ కప్ టైటిల్ గెలవడంలో టీమిండియా వెనకబడిపోతుంది అన్న విషయం తెలిసిందే. అత్యుత్తమ ప్రదర్శన చేసినప్పటికీ కీలకమైన మ్యాచ్ లలో మాత్రం ఓడిపోతూ నిరాశ పరుస్తూ ఉంది. ఈ క్రమంలోనే జూన్ నెలలో ప్రారంభం కాబోయే వరల్డ్ కప్ టోర్నిలో ఎలాంటి తప్పిదాలు చేయకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని బీసీసీఐ అనుకుంటుంది. ఈ క్రమంలోనే అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగేందుకు ఇప్పటికే ప్లాన్ సిద్ధం చేసుకుంది అని చెప్పాలి. అయితే ఐపీఎల్లో బాగా రాణించిన ఆటగాళ్లకు టి20 వరల్డ్ కప్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది అని అందరూ మాజీ ఆటగాళ్లు అంచనా వేస్తున్నారు. అయితే వరల్డ్ కప్ జట్టును ప్రకటించేందుకు ఇప్పటికే ఐసీసీ డెడ్ లైన్ కూడా విధించింది అన్న విషయం తెలిసిందే. దీంతో మరికొన్ని రోజుల్లో బీసీసీఐవరల్డ్ కప్ జట్టును అఫీషియల్ గా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలోనే టి20 ప్రపంచ కప్ జట్టు లో ఎవరికి చోటుదక్క పోతుంది అన్నది ఆసక్తిగా మారిపోయింది. ఇదే విషయంపై ఎంతో మంది మాజీ ఆటగాళు ఇప్పటికే స్పందించగా.. ఇక పలువురు టీం ఇండియా ప్లేయర్స్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ ఉండడం గమనార్హం. అయితే ఒక ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ రావడం ఖాయం. ఇక అతనికి జోడిగా ఎవరిని ఎంపిక చేస్తారో అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ప్రస్తుత ఐపీఎల్ లో రాణిస్తున్న యశస్వి జైస్వాల్ ను ఎంపిక చేసే అవకాశం ఉంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై మరో ఓపనర్ గిల్ స్పందించాడు. గత ఏడాది ఐపీఎల్లో 900 పరుగులు చేశాను. వన్డే వరల్డ్ కప్ ఆడాను. టీ20వరల్డ్ కప్ లోను ఆడితే మరో కల తీరినట్లే. జట్టులో ఉంటాను అన్న నమ్మకం ఉంది. ఎంపిక అవ్వకపోతే బాధపడతా. కానీ ఏదేమైనా జట్టుకు అండగానే ఉంటా అంటూ గిల్ చెప్పుకొచ్చాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్ కి షాక్..



ప్రస్తుతం టీమిండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్న రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారినపడి దాదాపు రెండేళ్ల పాటు ప్రొఫెషనల్ క్రికెట్ కి దూరమైపోయాడు అన్న విషయం తెలిసిందే.అయితే భారీ విరామం తర్వాత ఇటీవల %ఐజూశ్రీ% లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్గా బాధ్యతలు చేపట్టి మళ్లీ టీం ని ముందుకు నడిపిస్తున్నాడు. అయితే మొదట్లో తడబాటుకు గురైనప్పటికీ.. ఆ జట్టు ఇప్పుడు ప్రస్తుతం అద్భుతంగా రాణిస్తుంది. మరి ముఖ్యంగా కెప్టెన్ రిషబ్ పంత్ అయితే వ్యక్తిగత ప్రదర్శనలతో అదరగొట్టేస్తున్నారు అని చెప్పాలి. ప్రతి మ్యాచ్ లోను భారీ స్కోర్ చేస్తున్నారు. అయితే ఇలా కెప్టెన్ గా ఆటగాడిగా పంత్ పరవాలేదు అనిపిస్తున్నప్పటికీ అతనికి దురదృష్టం మాత్రం వెంటాడుతూనే ఉంది. ఇప్పటికే పలు మ్యాచ్ లలో స్లో ఓవర్ రేట్ నమోదు చేశాడు అన్న కారణంతో ఇక భారీ జరిమానా పడింది అన్న విషయం తెలిసిందే. అయితే ఇక ఇటీవల ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ చేసిన ఢిల్లీ.. ఆ తర్వాత లక్ష్యాన్ని కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యింది. దీంతో పది పరుగుల తేడాతో విజేయడంకా మోగించింది అని చెప్పాలి. అయితే ఈ మ్యాచ్ లో మరోసారి రిషబ్ పంత్ స్లో ఓవర్ రేట్ నమోదు చేశాడు. దీంతో అతనిపై నిషేధం పడే అవకాశం ఉంది అంటూ వార్తలు వస్తున్నాయి. నేడు కోల్కత్తా తో జరిగే మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ కూ షాక్ తగిలే అవకాశం కనిపిస్తుంది స్లో ఓవర్ రేట్ నమోదు చేసిన కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ పంత్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా చెల్లించాడు. ఇక ఇటీవల ముంబైలో జరిగిన మ్యాచ్లో కూడా మరోసారి ఇదే తప్పు రిపీట్ అయింది. ఈ క్రమంలోనే రూల్స్ ప్రకారం అతనికి 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధం పడే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇక కోల్కతాతో జరిగే మ్యాచ్లో రిషబ్ పంత్ ఒక మ్యాచ్ పాటు నిషేధానికి గురి అయ్యే అవకాశం ఉంది అన్నది తెలుస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి.

## పాండ్యా సంచలన విమర్శలు?




ఒకప్పుడు భారత క్రికెట్లో చెప్పుకొద్దుగా తెలుగు క్రికెటర్లు చాలా తక్కువగా ఉండేవారు ఎప్పుడో ఓసారి మాత్రమే తెర మీదకి వచ్చి కొన్నాళ్లపాటు ఆకట్టుకునేవారు.కానీ ఈ మధ్యకాలంలో మాత్రం కాస్త ఎక్కువ మంది తెలుగు క్రికెటర్లు భారత క్రికెట్లో మంచి గుర్తింపును సంపాదించుకుంటూ ఉండటం గమనార్హం. అయితే కొంతమంది భారత జట్టు తరపున అదరగొడుతూ ఉంటే ఇంకొంతమంది ఐపీఎల్ లాంటి టోర్నీలలో ఆకట్టుకుంటూ ఉన్నారు అని చెప్పాలి. ఇలా గత కొంతకాలం నుంచి తన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న తెలుగు క్రికెటర్లలో తిలక్ వర్మ కూడా ఒకరు. ఐపీఎల్ లో ఛాంపియన్ టీం గా కొనసాగుతున్న ముంబై ఇండియన్స్ జట్టులో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్నాడు తిలక్. అయితే గతంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో బరిలోకి దిగి జట్టు మొత్తం పూర్తిగా విఫలమైన సమయంలో కూడా తిలక్ వర్మ తన ఫామ్ ఎంతో చూపించాడు. ఇలా దాదాపు గత మూడు సీజన్స్ నుంచి కూడా ముంబై జట్టుకు కీలక ఆటగాడిగా మారిపోయాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ సీజన్లోను మంచి ప్రదర్శనలు చేస్తూ ఆకట్టుకుంటున్నాడు అని చెప్పాలి. ఇటీవల ఢిల్లీతో జరిగిన మ్యాచ్లో ఒకవైపు వికెట్లు పడుతున్న తిలక్ కర్మ మాత్రం క్రేజీలో పాతుకుపోయాడు 33 బంతుల్లో 63 రన్స్ చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కానీ ఇలాంటి మంచి ఇన్నింగ్స్ ఆడిన తిలక్ పై కెప్టెన్ హార్దిక్ విమర్శలు చేసాడు. ఢిల్లీ చేతిలో ఓటమికి ఎన్నో కారణాలు ఉన్న అటు తెలుగు కుర్రాడు తిలక్ కారణమని హార్థిక్ పాండ్యా అనడం చర్చనీయాంశంగా మారింది. 8 ఓవర్ లో అక్షర పటేల్ బౌలింగ్కు వచ్చారు. ఎడమచేతి వాటం బ్యాట్స్మెన్ అయిన తిలక్ వర్మ ఆ ఓవర్లు దూకుడుగా ఆడాల్సింది కానీ తొలి నాలుగు బంతులకు సింగిల్స్ తీశారు. అక్కడే మ్యాచ్ పోయింది అంటూ హార్దిక్ విమర్శించాడు. అయితే ఇలా కేవలం ఒక్క ఆటగాడివి హార్దిక్ టార్గెట్ చేసి ఇలాంటి కామెంట్స్ చేయడం సంచలనంగా మారిపోయింది.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నారాయణ విద్యార్థుల ఘనవిజయం



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 30:తార్నాక నారాయణ ఈ–టెక్నో పాఠశాల విద్యార్థులుపదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఘనవిజయంసాధించారు. 14 మంది విద్యార్థులకు 10 జిపిఏ సాధించగా, 10 మంది విద్యార్థులకు 9.8 జిపిఏ సాధించారు. పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర్ లు ప్రశంసించారు. ప్రిన్సిపాల్ పర్వేన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్కకృషి, పట్టుదల ఉంటేనే ఏదైనా సాధించగలరనీ అన్నారు దీనికి తోడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటేనే ఇంకావారు భవిష్యత్తులో ఇలాంటి విజయాలు సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి తెలంగాణ ఇంచార్జ్ముంతాజ్, హెడ్. శివరంజని, హైస్కూల్ కో–ఆర్డినేటర్ ఆజాద్, ఏడి సురేష్, ఏవో మహేందర్ పదవ తరగతి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మహేందర్ పాల్గొన్నారు

# గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు




ం రాజన్న సిరిసిల్ల జిల్లా , 30 ఏప్రిల్ 2024 ,ప్రజాబలం ప్రతినిధిటి.ఎస్.పి.ఎస్.సి. గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 9 న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సి సి కెమెరాలు తదితర ఏర్పాట్ల పై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందో బస్తు కేంద్రాల వద్ద ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ, జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ,30 ఏప్రిల్ 2024 ,ప్రజాబలం ప్రతినిధి సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 వ తేదీ నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని, 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో చరిత్ర సృష్టించిన గీతా విద్యా సంస్థలు. 10/10 జీపీఏ సాధించిన 27 మంది విద్యార్థులు.



మెదక్ ప్రాజబలం న్యూస్ :–పది ఫలితాల్లో గీతా విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి చరిత్ర సృష్టించారు. మెదక్ జిల్లా చరిత్రలో తొలిసారి 27 మంది విద్యార్థులు 10/10 జీపీఏ గ్రేడ్లు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గీతా విద్యా సంస్థల సెక్రటరీ రామాంజనేయులు, ప్రిన్సిపల్ మాధవి అభినందించారు. గత 30 ఏళ్లుగా విద్యారంగంలో ఉండడం నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడం మా ప్రత్యేకత అని వారు పేర్కొన్నారు. కృషి చేసిన ఇంచార్జిలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు.

# పి గన్నవరంలో కూటమి అభ్యర్ధి ప్రచారం

కోనసీమ గోదావరి లంక గ్రామాల మధ్య ఉన్న పి. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గన్నవరం , ఎర్రం శెట్టి వారి పాలెం గ్రామాల్లో ఎన్డీఏ అభ్యర్థి గిడి సత్యనారాయణ విస్తృత ప్రచారం చేపట్టారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి తీసుకువస్తే లంక గ్రామాలకు వంతెనల ద్వారా బాహ్య ప్రపంచంతో అనుసంధానం చేస్తామని ,గోదావరి కోత నివారణకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు

# కేంద్రంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం చారిత్రక అవసరం

## భైంసా లో జరిగిన మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న.బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి




ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. కేంద్రంలో మరో సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం చారిత్రక అవసరం అని అన్నారు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,భైంసా మండల కేంద్రంలో జరిగిన కుభీర్, భైంసా మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని ఎన్నికలలో విజయ పతాకాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారు. అబద్ధపు పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోగా, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కొత్త వాగ్దానాలను ఇస్తూ మళ్లీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. రిజర్వేషన్ ల విషయంలో కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, కాని మహిళా రిజర్వేషన్ తో పాటు ఉన్నత వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను అమలు పరిచిన ఘన చరిత్ర బీజేపీ పార్టీదని అలాంటి బీజేపీ పార్టీ పై రిజర్వేషన్ ల విషయమై కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని,అమిత్షా వీడియోను మార్ఫింగ్ చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు..ప్రతి కార్యకర్త యుగపురుషుడైన నరేంద్రమోదీ ని మరో సారి ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్గానిక్ వ్యవసాయ ప్రభుత్వం సహకారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 :ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సేంద్రీయ వ్యవసాయం ను ప్రోత్సహించేందుకు ప్రణాళిక రచిస్తున్నారని రాష్ట్ర ఐటీ పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలో వైశ్య భవన్ లో నిర్వహించిన హాజీపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి దారుల సంఘం – మంచిర్యాల జిల్లా కిసాన్ మేళా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దీళ్ళ శ్రీధర్ బాబు,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి,గొనే శ్యామ్ సుందర్ రావు,చైర్మన్ లు,వైస్ చైర్మన్ లు,రైతులు,ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన కిషన్ మేళా ను మంత్రి దుర్బిళ్ళ శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సేంద్రీయ వ్యవసాయం కు చేయూత ఇవ్వడం వల్ల రైతులకు పెట్టుబడి, ప్రజలకు ఎరువు రహిత ఆహార ఉత్పత్తులు అంది ఆరోగ్యంకు రక్షణ ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆర్గానిక్ వ్యవసాయం ఎలా చేయాలని ప్రభుత్వ సహకారం ఎలా అందించాలనే కోణంపై మంత్రులు,అధికారులతో సమాలోచన చేశారని తెలిపారు.ముఖ్యమంత్రి తో సేంద్రీయ వ్యవసాయ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరిక మేరకు మంచిర్యాల లో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు.మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి,చెన్నూర్,మంచిర్యాల నియోజకవర్గాల్లో పండ్లు, కూరగాయలు పండించే రైతులు,చేపలు,పాడి,రైతులకు అందు బాటులో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన పిదప భూసేకరణ చేయాలని అధికారులను పురమాయిస్తామని అన్నారు. మంచిర్యాల లో చేనేత దారులకు సౌకర్యం గా ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేస్తానని ప్రేమ్ సాగర్ రావు కు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... మంచిర్యాల లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం,ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేయాలనే వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం శ్రామిస్తుందన్నారు.రైతులు మూడు దశల్లో పంట మార్పిడి పంటలు వేయాలని సూచించారు. మొదటి దశలో వరి,రెండవ దశలో పప్పు దినుసులు, మూడవ పంటగా కూరగాయలు పండించాలని కోరారు.పంట మార్పిడి విధానం వల్లనే రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే విధానము కు రైతులు స్వస్తి పలకాలని సూచించారు. ఇక్కడ వనరులు,ఉత్పత్తులు, ఆదాయం ఇక్కడి వారే అనుభవించాలని ఆకాక్షించారు. ఆర్గానికి ఆహార ఉత్పత్తులు స్వీకరించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. విద్యాధికులు వ్యవసాయ రంగం వైపు మక్కువ చూపాలని ఎమ్మెల్యే వివేక్ పిలుపునిచ్చారు.ఆర్గానిక్ వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలని గొనె శ్యామ్ సుందర్ రావ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మేళా సభ్యులు,రైతులు, సంబంధించిన అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో జమ్మికుంట మైనారిటీ బాలికల పాఠశాల విజయకేతనం




జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 30 మంగళవారం రోజున విడుదల అయిన పదవ తరగతి ఫలితాలలో. జమ్మికుంట మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేశారు. అన్విత. త్రిష. విద్యార్థులు. 10/10 జి పి ఎ సాధించారు 23 మంది విద్యార్థులు 9.0 9.9 జి పి ఎ సాధించారు.

ఈనెల 24వ తేదీన విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో(సిఇసి/హెచ్ ఈ సి) విద్యార్థులు 98% ఉత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాలలో.ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను. పాఠశాల ప్రిన్సిపల్. ప్రణీత మరియు అధ్యాపక బృందం. ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయాలి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 30: బాధ్యతగల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సి -విజిల్ ను మొబైల్ లోయాప్ లో గూగుల్ పే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి -విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయిన ఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో, తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు .100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరిగిందని, క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. కావున ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని తెలిపారు.జిల్లావ్యాప్తంగా ఈ రోజు వరకు సి- విజిల్ యాప్ ద్వారా 40 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# జన జాతర సభలో అపశృతి మహిళ మృతి.

జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 30జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ కు వచ్చిన వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ వయస్సు 60 సంవత్సరాలు మహిళ వడదెబ్బ తగిలి మృతి చెందింది భర్త మధునయ్య మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు వేడి తీవ్రత అధికంగా ఉండడంతో తీవ్ర దప్పికకు గురై మృతి చెందినట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతి చెందడం బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.



# సెలవులు ముగిసేలోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ 30 ఏప్రిల్ 2024 ,ప్రజాబలం ప్రతినిధివేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలం లోని వట్టెంల, ఫాజుల్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా సెల్ భే షోరూమ్ ప్రారంభం.

# హాజరైన ప్రముఖులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు.

## ప్రారంభ ఆఫర్ లో 50 వేల స్మార్ట్ టివి కొనుగోలు చేసిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అఫ్జర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు.



మెదక్ తూప్రాన్, ఎప్రిల్, 30. ప్రజాబలం న్యూస్ :-మెదక్ జిల్లా తూప్రాన్ వ్యాపార రంగంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవాలతో దినదిన అభివృద్ధి చెందుతుంది.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా మంగళవారం ఉదయం తూప్రాన్ పట్టణంలోనీ నర్సాపూర్ చౌరస్తా సమీపంలో దేశ గ్రామ ప్రజలకు సాధ్యమైనంతవరకు తమ సర్వీస్ సేవలను అందించాలని ఉద్దేశంతో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే

త్రీ టైర్స్ లోకల్ సిటీ మున్సిపాలిటీలో ప్రారంభించేందుకు సిద్ధమయ్యామని ఈ సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో తన కొత్త షోరూమ్‌ను కస్టమర్ల కోరిక మేరకు ఘనంగా హట్టహసంగా ప్రారంభించింది. మొదటి రోజు ప్రారంభ ఆఫర్ లో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అఫ్సర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు లు కలిసి 50 వేల రూపాయలు చెల్లించి స్మార్ట్ టివి కొనుగోలు చేసి భోని కొట్టారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఇంత పెద్దఎత్తున అద్భుతమైన సెల్‌బే షోరూమ్‌ను ప్రారంభించేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సెల్‌బే మేనేజ్‌మెంట్‌ను సర్వత్ర అభినందించారు. ఈ సందర్భంగా సెల్ బే యాజమాన్యం మీడియాతో మాట్లాడుతూ తూప్రాన్ ప్రజలకు సకల సౌకర్యాలతో కూడిన సెల్‌బే షోరూమ్‌ను ఏర్పాటు చేయడం గొప్ప సువర్ణఅవకాశం అని అన్నారు. ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్పేర్ పార్ట్స్, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల యొక్క అన్ని అవసరాలను తీరుస్తుందనీ తెలిపారు. గజ్వేల్ నియెజకవర్గం తూప్రాన్ మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని మరియు ప్రారంభ ఆఫర్‌లను పొందాలని వారు కోరారు. బ్రాండెడ్ నెక్ బ్రాండ్, కేవలం రూ. 99/- మొదటి మూడు వేలు కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర కేవలం రూ. 7999/-, కొన్ని ప్రత్యేక బ్రాండెడ్ టీవీ లతో సౌండ్ బార్ విత్ ఉఫర్ ఉచితంగా లభిస్తుందన్నారు. అలాగే కేవలం రూ. 5999/- కి ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ లభిస్తుందన్నారు. మరియు ప్రతి



ఒక్కరి డ్రీమ్ ఐ ఫోన్ నెలవారీ ఈ ఎం ఐ లో కేవలం రూ. 2705/- కె పొందవచ్చు అన్నారు. ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై ఒక ఖచ్చితమైన బహుమతి, అదే విధంగా రూ.15000/ పై స్మార్ట్ ఫోన్ కొనుగోలు పైన %=o%.2499/- విలువగల బ్రాండెడ్ ఇయర్ బడ్స్ ఉచితంగా లభిస్తాయని చెప్పారు. అనంతరం సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు, సెల్ బే యాజమాన్యం సుహాస్ నల్ల చెరువు మాట్లాడుతూ అత్యుత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా తమ గౌరవనీయమైన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుంది. అర్హతగల కస్టమర్లు మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొందవచ్చని ఆయన చెప్పారు. కంపెనీ తన సేవలను దక్షిణ భారతదేశంలోని మూల మూలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకే 3 టైర్ నగరాల్లోకి ప్రవేశించడం ప్రారంభించిందని తెలిపారు.

ఇందులో భాగంగా తూప్రాన్ అటువంటి చౌరవలో ఒకటి సెల్‌బే షోరూమ్ ప్రారంభించామని అన్నారు. క్షియోమి, రియల్మి, సాంసంగ్, వివో, ఒప్పో, వన్ ప్లస్, పోకో, అప్పిల్, మొదలైన అనేక రకాల మొబైల్ మరియు స్మార్ట్ టీవీ బ్రాండ్‌లకు సెల్‌బే వన్ స్టాఫ్ హబ్ అని తెలిపారు. అనంతరం సెల్ బే యజమాన్యం సుహాస్ నల్లచెరు,వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్ భార్గవ్ మాట్లాడుతూ తన కస్టమర్‌లను చేరుకోవడంలో సెల్‌బే పాత్ర గురించి మరియు ఎప్పటికప్పుడు మెరుగైన రీతిలో సేవలను విస్తరించడం గురించి వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా, తూప్రాన్ పట్టణంలో సొగసైన వాతావరణంతో ప్రారంభించబడిందనీతెలిపారు. సెల్‌బేలో మొబైల్ ఇన్సూరెన్స్ కూడా అందుబాటులో ఉందని, అన్ని ఉత్పత్తులు నిజాయితీ ధరలకే లభిస్తాయని గర్వంగా చెప్పారు. మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఉపకరణాలు మరియు అందుబాటులో ఉన్న ఉత్తమ ప్రారంభ ఆఫర్‌లను కొనుగోలు చేయడానికి వినియోగదారులందరూ కొత్త షోరూమ్‌ను సందర్శించాలని ఆయన అభ్యర్థించారు. సెల్‌బే ఎల్లప్పుడూ కస్టమర్ సర్వీస్ కు ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే తమ స్టోర్ పరిసరాల్లో ఉచిత హోమ్ డెలివరీ సౌకర్యం ఉందని చెప్పారు. అనంతరం సెల్‌బే మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ కస్టమర్ కొనుగోలు విధానం కొత్త పోకడలను అనుసరిస్తుందని వారికీ అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ మలుచుకుంటున్నామని చెప్పారు. అందులో భాగంగా సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులు అనుసరిస్తున్నామని చెప్పారు . కార్యక్రమం లో వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్ భార్గవ్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ క్షియోమి హెడ్ అన్వార్, ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్ బే మీడియా పిఆర్ఓ గోపి , టీమ్ సభ్యులు, బ్రాండ్స్ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రాజప్రతినిదులు, గ్రామస్తులు కస్టమర్‌లు గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి స్థానం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకును సాధించడంతో అధికారులను కలెక్టర్ అభినందించారు. నిర్మల్ జిల్లా 99.09%తో ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిందని, ఇది ఎంతో గొప్ప విషయం అని తెలిపారు.వరుసగా రెండోసారి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయం అని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 8923 మంది పదవ తరగతి పరీక్ష రాయగా అందులో 8823 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేసినటువంటి డిఈఓ రవీందర్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఫలితాలు ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన డిఈఓ రవీందర్ రెడ్డిని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో కూడా మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈఓ రవీందర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు,ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# దేశానికై గర్వ కారణ మైన ఎన్నికల పర్వంలో ఓటు అనే వజ్రాయుధాన్ని వృధా పరచవద్దు.




రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 30 ఎప్రిల్ 2024:భారత దేశ ప్రజా స్వామ్యంపై విశ్వాసంతో సత్ సాంప్రదాయాలను జాతి మత వేష భాష కుల వర్గ ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న నార్సింగి మునిసిపల్ కౌన్సిల్ కమీషనర్ శరత్ చంద్ర అధ్యక్షతన మణికొండ కౌన్సిల్ అంతర్భాగమైన అలకాపురి టౌన్షిప్ నందు గల మహాత్మా గాంధీ పార్క్ లో ఎప్రిల్ 30 మంగళవారం రోజున ఓటర్ అవగాహణ సదస్సులో పిలుపునిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడ మైనదనీ ఇందులో స్థానిక అల్కాపూర్ అధ్యక్షుడు వంశీ, హ్యూమన్ రైట్స్ సభ్యుడు శ్రీనివాస్ మీనన్ తది తర కాలనీ వాసులు, ఆల్ కాలనీ ఫెడ్రేషన్ కార్యదర్శి ఆంజనేయులు, సభ్యుడు కాంతారావు, వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు తరపున మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, కోశాధికారి దిలీప్ కక్కడ్ లు హాజరై తమ తమ విలువైన అభిప్రాయములు తెలియ పరచుతూ ప్రత్యేకముగా ఎన్నికల సందర్భంగా 11మే న రెండవ శనివారమనీ 12న ఆదివారమని 13న సెలవుతో కూడిన ఎన్నికలు ఉన్నవని, వరుస సెలవులను సాకుగా చూపుతూ తుచ్ఛమైన లాలూచీ లకు లోనూ కాకుండా ఎన్నికలలో మీ యొక్క అమూల్య మైన ఓటు వేసీ దేశ పౌరునిగా ఓటు అనే ఆయుదాన్ని వాడి దేశ పౌరునిగా ముందుండాలని, ఇదే తరహా రాబోయే మే 5 ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు మళ్లీ జరిగే ఓటర్ అవగాహణ సదస్సుకు కలసి కట్టుగా మణికొండ వాసులందరు హాజరవ్వాలని నోడల్ అధికారి శరత్ చంద్ర తెలియ పరచడమైనది.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

## అధికారులకు,సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం పోలీస్ కమీషనర్ ఐపిఎస్(ఐజీ) ఎం.శ్రీనివాస్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసిన 4 ఎస్సై లు టి.విక్టర్ 1981 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 42 సంవత్సరాల 6 నెలల సర్వీస్,ఎన్.సురేందర్ 1983 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల 9 నెలల సర్వీస్,టి.గంగరాజు గౌడ్ 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీస్,ఎన్.లింగాన్న 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల ఒక నెల సర్వీస్ పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి ఈరోజు పదవి విరమణ సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ (ఐజీ) ఎం.శ్రీనివాస్ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని,ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగ ణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఎస్సై పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ,హెడ్ కానిస్టేబుల్ గా,ఏ ఎస్ గా, ఎస్సై గా పదోన్నతి పొంది సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి 40 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని సిపి అన్నారు.విధి నిర్వహణలో పగలనక, రాత్రనక,పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఏఆర్ ఏసీపీ సురేంద్ర, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రమేష్ బాబు, ప్రేమ్ కుమార్,ఏఓ అశోక్ కుమార్,సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి,సంధ్య, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 30తెలంగాణ పదోతరగతి పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలయ్యాయి. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. ఈసారి ఫలితాల్లో మొత్తం 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణులు కాగా, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 3927 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 6 పాఠశాలల్లో జీరో ఉత్తీర్ణత నమోదైంది. సున్నా ఫలితాలు వచ్చిన పాఠశాలలన్నీ ప్రైవేటు స్కూల్స్ కావడం గమనార్హం. ఫలితాల్లో 99.09 శాతంతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, 98.65 శాతం ఉత్తీర్ణతతో సిద్ధిపేట జిల్లా రెండోస్థానంలో, 98.27 శాతం ఉత్తీర్ణతతో సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇక 65.10 ఉత్తీర్ణతతో వికారాబాద్ జిల్లా అట్టడుగు స్థానంలో నిలిచింది.

తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. అయితే ఫలితాల వెల్లడి సమయంలోనే పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన తేదీలను విద్యాశాఖ వెల్లడించింది. దీనిప్రకారం జూన్ 3 నుంచి 13 వరకు పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలతో సంబంధం లేకుండా పరీక్షల్లో ఫెయిల్ అయినా విద్యార్థులందరూ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించి, పరీక్షలకు హాజరుకావాలని విద్యాశాఖ సూచించింది.విద్యార్థులు మే 16 వరకు సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించవచ్చు. పదోతరగతి ఫలితాలపై ఏమైనా అనుమానాలుంటే రీకౌంటింగ్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం రూ.500 ఫీజు చెల్లించాలి. ఇక రీవెరిఫికేషన్, డూప్లికేట్ క్వశ్చన్ పేపర్స్ కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. మే 15 లోగా నిర్ణీత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సంతకం చేయించిన దరఖాస్తులో హాల్‌టికెట్లు జతపరిచి డీఈవో ఆఫీస్‌కు పంపించాల్సి ఉంటుంది. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో మాత్రమే వీటిని ఇవ్వాల్సి ఉంటుంది. కొరియర్, పోస్టు చేసిన దరఖాస్తులు స్వీకరించేది లేదని అధికారులు తేల్చి చెప్పేశారు.

ఫలితాల్లో బాలికలదే హవా..

తెలంగాణ పదోతరగతి పరీక్షలకు మొత్తం 5,05,813 మంది విద్యార్థులు హాజరుకాగా.. 4,91,862 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో మొత్తం 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు రామగుండం కమిషనర్ ఐపిఎస్ (ఐజీ) ఎం శ్రీనివాస్




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఏపీఎస్(ఐజీ) ఎం.శ్రీనివాస్, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది.మద్యం సేవించి వీధుల్లో రోడ్ల పైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణ మి%శీ%చి%శీ%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 2024-05-01 నుండి 2024-06-01 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసి188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసంప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 2024-05-01 నుండి 2024-06-01 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.ఐపీఎస్ 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# జెడ్ పీ ఎచ్ ఎస్ మణికొండ విద్యార్థులకు అభినందనలు తెలిపిన వీ ఆర్ 4 సాహయోగ్ చారిటబుల్ ట్రస్టు.


10 కి 10 జీ పీ ఏ సాధించిన కుష్వంత్


10 కి 9.8 జీ పీ ఏ సాధించిన భార్గవి


10 కి 9.8 జీ పీ ఏ సాధించిన మీర్యామి

రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 30 ఎప్రిల్ 2024:గవర్నమెంటు జిల్లా పరిషత్ హై స్కూల్ మణికొండలో 204 విద్యార్దులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా అందులో 86.27 శాతం అనగా 176 మంది ఉత్తీర్ణులైనారని, వారికి వారి తల్లి తండ్రులకు ప్రత్యేకంగా ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాలందరికి వీ ఆర్ 4 సాహయోగ్ చారిటబుల్ ట్రస్టు తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షల ఉత్తీర్ణత సరా సరి గ్రేడ్ పాయింట్లు 10 కి 10 సాధించిన కుశ్వంత్, 9.8 సాధించిన భార్గవి, మిర్యామి మరియు మొత్తంగా సరా సరి గ్రేడ్ పాయింట్లు 10 కి గాను 9 సాధించిన ఘనత 17 మంది విద్యార్థులు ఉన్నారని వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాబోయే సమయంలో వీరు మున్మందు చదువు కోవడానికి ఏ రకమైన సహాయం అయినా చేయడానికి తమ ట్రస్ట్ అన్నివిధాల ముందుంటుందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపినారు.

# మూగజీవుల సేవా సంఘం రామకృష్ణపూర్ ఆధ్వర్యంలో మూగజీవులకు ఆహారం అందించిన జంతు ప్రేమికులు




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 : మంచిర్యాల వాస్తవ్యులు భాగ్యలక్ష్మి మనవరాలి పుట్టిన రోజును పురస్కరించుకొని మూగ జీవుల సేవా సంఘం రామకృష్ణపూర్ వైస్ ప్రెసిడెంట్ సంగెం శ్రీధర్ ఆధ్వర్యంలో మూగజీవులకు ఆహారంగా అందించిన జంతు ప్రేమికులు.మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆవులకు పుచ్చకాయలు, దోసకాయలు, సొరకాయలు,బీట్రూట్,తౌడు పెసరి పొట్టు సమర్పించినారు. ఇట్టి ఆహారం రామకృష్ణాపూర్ రాజీవ్ ఛౌక్ కూరగాయల మార్కెట్ దగ్గర ఆవులకు పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూగజీవుల సేవా సంఘం రామకృష్ణాపూర్ సభ్యులు గంధం బాబురావు, వేముల హరీ ప్రసాద్,సంగెం శ్రీధర్,మద్రి స్వామి,కంచెర్ల శ్రీనివాస్,ఆవిడపు రాజశేఖర్, సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com